స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

నంపుటి 15 * సంచిక 175 * * హైదరాబాద గురువారం 5-7-1962 * * 4 పేజీలు 7 నయాపైసలు

తూర్పు పాకిస్తాన్‌కు గోధుమలు

న్యూఢిల్లీ జులై 4

భారత దేశానికి గోధుమలు తీసుకొని వస్తున్న రెండు నౌకల తూర్పు పాకిస్తాన్‌కు మళ్ళించడానికి భారత ప్రభుత్వము అంగీకరించింది. తూర్పు పాకిస్తాన్‌లో తీవ్ర కాటక పరిస్థితులు ఏర్పడినందున ఈ గోధుమ కరాచి ప్రభుత్వ కోర్కెపై తూర్పు పాకిస్తాన్‌కు ఇవ్వబడుతుంది. ఈ రెండు నౌకలు 20వేల టన్నుల గోధుమలు తీసుకొని వస్తున్నాయి.

భారతదేశానికి డీసెల్ రైలింజన్లు

న్యూఢిల్లీ, జులై.

భారత దేశపు రవాణా ఇబ్బందుల దూరం చేయు నిమిత్తై పోలెండ్ రూపాయి చెల్లింపు పద్ధతిలో డీసెల్ రైలు ఇంజన్ల వరపరం చేయగలదు. చెకోస్లవేకియా ప్రతినిధివర్గము ప్లానింగ్ కమీషన్ రైల్వే బోర్డు రక్షణా కమ్యూనికేషన్ల మంత్రిత్వాంగంతో ఈ విషయమై సంప్రదింపుల జరిపింది. చెకోస్లవేకి 160 హెచ్. పి. నుండి 2 వేల హెచ్. పి. ల డీసెల్ రైలింజన్ల రకంగా ఉత్పత్తి చేస్తున్నది. భారత దేశంలో డీసెల్ రైలింజన్ల ఫ్యాక్టరీ స్థాపనకు గూడా చెకోస్లవేకియా సహాయ పడగలదని ఈ ప్రతినిధివర్గము తెలిపింది

101681

కొత్త పరిశ్రమల స్థాపనకు రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ ఈనెల మొదటి తేదీన దివంగతులైనారు. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, రక్షణ మంత్రి కృష్ణమేనన్, పశ్చిమ బెంగాల్ గవర్నర్ మిస్ పద్మజానాయుడు, కేంద్ర సాంస్కృతిక వ్యవహారాలమంత్రి ప్రొఫెసర్ హుమాయూన్ కబీర్ డాక్టర్ రాయ్‌కు శ్రద్ధాంజలిని సమర్పిస్తున్న దృశ్యం.

ప్రస్తుతవిద్యుచ్ఛక్తికొరత తాత్కాలికమైనది

శాసనసభలో పరిశ్రమలపద్దుల ప్రతిపాదిస్తూ మంత్రి డాక్టర్ ఎం. ఎస్. లక్ష్మీనరసయ్య వివరణ

హైదరాబాద్, జులై 4

పారిశ్రామిక అవసరాలకై స్థలసేకరణలోగల ఇబ్బందుల నివారణకు "భూమి సేకరణ" శాసనాన్ని సవరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నదని నేడు రాష్ట్ర శాసనసభలో పరిశ్రమల మంత్రి డాక్టర్ ఎమ్. ఎస్. లక్ష్మీనరసయ్య తమ శాఖ డిమాండ్ల ప్రతిపాదిస్తూ తెలిపారు. కొత్త పరిశ్రమల స్థాపనకై ప్రభుత్వం కలిగించే సౌకర్యాలు వివరిస్తూ సరళ ధరలలో భూమిని కొత్త పరిశ్రమల స్థాపనకై రాష్ట్ర ప్రభుత్వం ఇప్పించుటలో తోడ్పడగలదన్నారు.

ఈమధ్య సుప్రీంకోర్టు ఇచ్చి తీర్పు దృష్ట్యా పరిశ్రమల స్థాపనకై స్థలసేకరణలో కాత్కాలిక అవరోధము ఏర్పడినదని ఈ సందర్భములో కేంద్ర ప్రభుత్వముతో సంప్రదించడమవుతున్నదన్నారు వీరు-

హైదరాబాదు నగరము మరియు ఇతర ప్రాంతాలలో తీవ్రగతిన భూమిధరలు పెరగకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోగలదని మూడవ ప్రణాళికలో పారిశ్రామిక అవసరాలకై భూముల సేకరణకు అభివృద్ధి పరచడానికి రు-75లక్షలు ప్రత్యేకించబడినవని శ్రీ లక్ష్మీనరసయ్య తెలిపారు- ప్రస్తుతముగల విద్యుచ్ఛక్తి కొరత కాత్కాలికమైనదని ప్రభుత్వము విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని పెంచించడానికి తగు చర్యలు తీసుకుంటున్నదని పారిశ్రామిక అవసరాల పూర్తిచేయగలిగినంతగా విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు ఏర్పాట్లు చేయబడుతున్నాయని వీరు తెలిపారు-

పరిశ్రమలమంత్రి రాష్ట్రప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధికి చేస్తున్నకృషిని సమీక్షించారు. ప్రభుత్వము నడుపుతున్న పరిశ్రమలు లేక ప్రభుత్వము పేర్లుగల పరిశ్రమల పరిస్థితి ఎలా ఉన్నదో వివరించారు. ప్రభుత్వ పరిశీలనలోగల పథకాలేమిటో తెలిపారు. దుక్కు ఇనుము ఫ్యాక్టరీలో సెంపరేటర్ కార్పొరేషన్ ప్లాంటు, చెరకు నిప్పినుండి న్యూస్ ప్రింటు ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ, ఇంటిగ్రేటెడ్ గ్లాస్ ఫ్యాక్టరీ స్థాపన ప్రతిపాదనలగూర్చి వీరు వివరించారు. హంగెరి నిపుణుల సహాయముతో గ్లాస్ ఫ్యాక్టరీ స్థాపన ప్రతిపాదన గలదు.

ప్రభుత్వ అధ్వర్యంలో నడచే రాజమండ్రి పేపర్ మిల్లుసుజాయింట్ స్టాక్ కంపెనీగా మార్చుటకు ప్రభుత్వం పూనుకొంటున్నదనికూడ వల్లఆసంస్థకు కేంద్ర సహాయంగూడా లభించగలదన్నారు పరిశ్రమలమంత్రి ప్రభుత్వం రాజమండ్రిలో కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్లును ఏర్పరచదలుస్తున్నది. చేతి వృత్తుల అభివృద్ధి కార్పొరేషన్ మ గూడా స్థాపించగలదు- పారిశ్రామిక సమాచార సంస్థాలకై కేంద్రసమాచార బ్యాంకు స్థాపనకు కృషిజరుగుతున్నది.

నేటి చర్చలో పాల్గొన్న సభ్యులు కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పట్ల చిన్న చూపుచూస్తున్నదని కేంద్రప్రభుత్వం తాను నిర్వహించే పరిశ్రమల నిరాకరణలో ఏర్పరచడంలేదనివిమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి గనులకు కేంద్రానికి స్వాధీనపరచేయకుండా ఉండటాన్ని సమర్థించారు-

న్యూస్ ప్రింట్ దిగుమతిపై నిర్బంధాలు

విదేశ మారక ద్రవ్యం కొరతవల్ల

న్యూఢిల్లీ, జులై 4

1962 మే మొదటి తేదీన న్యూస్ ప్రింట్ దిగుమతివిధానాన్ని సడలిస్తూ చేయబడిన ఉత్తర్వు ప్రస్తుత విదేశ మారక ద్రవ్యం కొరతవల్ల ఉపసంహరించుకోబడింది. 1962 ఏప్రిల్ నుండి 19 3 మార్చికై సవరించబడిన న్యూస్ ప్రింట్ దిగుమతి విధానం త్వరలో వర్తింపబడుతుంది.

లెజిస్లేచర్ సెక్రటేరియట్ ప్రత్యేకంగా ఏర్పాటు

సభ్యుల డిమాండుపై సమగ్రంగా పరిశీలిస్తానని సభాపతి హామీ

హైదరాబాద్, జులై 4

ప్రస్తుతము సాధారణ పరిపాలనశాఖ క్రిందనున్న లెజిస్లేచర్ సెక్రటేరియట్‌ను విడదీసి స్వతంత్రశాఖగా ఏర్పాటుచేయు విషయాన్ని తుణ్ణముగా పరిశీలిస్తానని ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి నేడు హామీ ఇచ్చారు.

రాజ్యాంగములోని 187వ సూత్రం క్రింద ప్రత్యేక సెక్రటేరియట్ ఏర్పాటు నిబ్బంది ప్రతి రాష్ట్రశాసనసభకు ఉండాలని ఉంది.

నేడు ప్రశ్నోత్తరాల సమయంలో సెక్రటేరియట్ నిబ్బందిని సాధారణ పరిపాలనశాఖనుండి విడదీసి ప్రత్యేకముగా నుండాలని సభ్యులు కోరగా సభాపతి పై సమాధాన మిచ్చారు.

ప్రస్తుతమున్న లెజిస్లేచర్ సెక్రటేరియట్ రాజ్యాంగ సూత్రానికి విరుద్ధముగా లేదనీ, కనుక మార్పు చేయాల్సిన అవసరము ప్రభుత్వానికేదీ కన్పించలేదని, ప్రస్తుత విధానమే మంచిదని కేంద్ర ప్రభుత్వం గూడ అభిప్రాయపడిందని ముఖ్యమంత్రి తెలుపగా సభ్యులు ప్రశ్నల వర్షము కురిపించారు.

ఈ విషయములో కేంద్రముతో నడిచిన ఉత్తర ప్రత్యుత్తరాలను సభ ముందుంచుమని సభ్యులు కోరగా అట్టి ఉత్తర ప్రత్యుత్తరాలు సాధారణంగా సభ ముందుంచుటకు వీలులేదని ముఖ్యమంత్రి అన్నారు.

రాష్ట్ర అవతరణ తర్వాత అప్పటి సభాపతితో సంప్రదించి రాజ్యాంగ సూత్రాల క్రమగుణ్యముగా లెజిస్లేచర్ సెక్రటేరియట్ నిబంధనలు రూపొందించబడినవని, అట్టి నిబంధనలే ఇప్పుడుగూడ కొనసాగింపబడుచున్నవని, కొత్త నిబంధనలేవీ చేర్చలేదని, ఉద్యోగుల నియామక సర్వీస్ కమీషన్ చేస్తుందని, నిబ్బంది నియామకములో ప్రభుత్వ జోక్యం లేదని, కొన్ని నిబంధనలను మార్చదలచిన అభ్యంతర మేమీలేదని ముఖ్యమంత్రి వివరించారు.

ఉత్తర ప్రత్యుత్తరాలను సభ ముందుంచాలని శ్రీ టి. నాగిరెడ్డి పట్టుబట్టగా స్పీకర్ కల్పించుకుని "ప నిబంధనల క్రింద తాను పనిచేయుచున్నానో అట్టి నిబంధనలు కొన్ని పక్రమముగా లేవని తెలుపని, కనుక ఈ విషయాన్ని సమగ్రంగా పరిశీలించి సభకు తెలియజేయువరకు సభ్యులు ఓపిక పట్టాలని కోరారు.

పంజాబు ప్రతిపక్షాల ప్రతినిధులకుఇంటర్వ్యూ

అగస్టువరకు వీలుపడదని రాష్ట్రపతి వెల్లడి

అంబాలా, జులై 4

పంజాబు తాత్కాలిక పద్దులబిల్లు విషయమై పంజాబు శాసనసభ ప్రతిపక్షాల ప్రతినిధులు వచ్చేఆగస్టువరకు తనతో కలియుటకువీలుపడదని, తాను పర్యటనపై బయలుదేరుటే అందుకు కారణమని రాష్ట్రపతి తెలిపారు.

రాష్ట్రపతి ఆమోదముద్ర లభించేలోగా బిల్లునుగూర్చి తమ అభిప్రాయాలను తెలియజేయుటకు జులై 2వ వారంలో రాష్ట్రపతి ఇంటర్వ్యూను ప్రతిపక్షాల ప్రతినిధులు కోరియుండిరి.

హరిజన పంచేమానికి నిధులను పెంచునిమిత్తం బిల్లు బడ్జెట్ సమావేశంలో ఆమోదింపబడింది.

అల్జీరియాతో సత్సంబంధాలు

సోవియట్ ప్రధాని ఆకాంక్ష

మాస్కో, జులై 4

స్వతంత్ర అల్జీరియాతో సత్సంబంధాలను కలిగియుండాలని సోవియట్ ప్రభుత్వమాశిస్తున్నట్లు నిన్నప్రధాని కృశ్చేవ్ ప్రకటించాడు. అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ ప్రధాని యూసెఫ్ బెన్ ఖెద్దాకు అభినందన సందేశమంపుతూ యీ విషయాన్ని కృశ్చేవ్ వ్యక్తపరిచాడు.

కోసినది వరదలు

పాట్నా, జులై 4

కోసినది తూర్పుగట్లకు ఏర్పడిన ప్రమాదాన్ని తప్పించడానికి జూన్ 26వ తేదీనుండి దమను ఇంజనీర్ల క్రింద వందలాది కార్మికులు నిర్విరామంగా రాత్రింబగళ్ళువనిచేస్తున్నారు. గోపాల్‌పూర్ సమీపంలో వరద నీటివల్ల కోసిగట్లకు చాలావరకు గండ్లుపడినవి.

మోత్కూర్‌లో పోలీసు కాల్పులు జరుపలేదట

రేకుపై రాయిబడితే ప్రజలు పోలీసుకాల్పని భ్రమపడ్డారని ముఖ్యమంత్రి

హైదరాబాదు, జులై 4

1962 ఫిబ్రవరి 9వ తేదీన మిర్యాలగూడా తాలూకా లోగామోత్కూరు గ్రామములో కమ్యూనిస్టులు తీసిన ఊరేగింపుపై పోలీసు కాల్పులు జరిపిందనుటను నేడు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఖండించారు-

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ శ్రీని వాసరెడ్డి ప్రశ్నకు ముఖ్యమంత్రిపై సమాధానమిచ్చారు. అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ కొందరు రాళ్లు రువ్వగా ఒకరాయి ఒక యింటిరేకు కప్పుపైబడి పెద్దశబ్దమైందని. అట్టి శబ్దము పోలీస్ కాల్పు వల్ల కలిగిందని ప్రజలు భ్రమపడ్డారని చెల్లడించారు. అందుపై శ్రీ టి. నాగిరెడ్డి ఆక్షేపణ తెలుపుతూ రాతి వల్ల రేకుపై కలిగిన శబ్దాన్ని తుపాకి చప్పుడని ప్రజలు భ్రమపడ్డారనుటను యెవరూ నమ్మరన్నారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ మాజీ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. వెంకటరెడ్డి గృహముపై 1962 ఫిబ్రవరి 22న జాడీ జరిగిన మాట వాస్తవమని, దుండగులకు వ్యతిరేకముగా పోలీసు కేసులు నమోదు చేసిందని ముఖ్యమంత్రి తెల్పారు.

గుంటూరు జిల్లా బాపట్లలో దివదివము పెరుగుచున్న దొంగతనాల నరికట్టుటకు ప్రత్యేక పోలీసు ఏర్పాటు చేయబడిందని యింకొక ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

రాజధానికిరాష్ట్రపతి తిరిగిరాక

న్యూఢిల్లీ, జులై 4

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ కలకత్తా నుండి ప్రత్యేకరైలులో నేడు యిచటికిచేరారు. దారిపొడుగునా రైల్వే స్టేషన్లలో ప్రజలు రాష్ట్రపతిని దర్శించుకున్నారు. ముఖ్యంగా మొగల్‌సరాయ్, అలహాబాదు స్టేషనులందు పెక్కుమంది రాష్ట్రపతి దర్శనార్థము మూగారు.

అల్జీరియా స్వాతంత్ర్యం

బ్రిటన్ ప్రభుత్వం గుర్తింపు

లండన్, జులై 4

అల్జీరియా స్వాతంత్ర్యాన్ని బ్రిటన్ నిన్న మధ్యాహ్నం అధికార పూర్వకంగా గుర్తించింది.

భూమిశిస్తుహెచ్చింపు ప్రతిపాదనకు మండలిలో ప్రాతికూల్యం

ప్రత్యామ్నాయ రాబడిమార్గాల వెదకాలని సభ్యుల వాదన

హైదరాబాద్, జులై 4

దేవాలయాలు, మత పీఠాలలాంటి సంస్థల భూముల జాతీయంచేసి అయినా ప్రభుత్వం తన రాబడిని పెంచుకోవాలిగాని భూములపై అదనముగా శిస్తు విధించరాదని నేడు శాసన మండలిలో బడ్జెట్‌పై రెండవరోజు చర్చ సందర్భంగా పలువురు సభ్యులు కోరారు.

శ్రీ ఎ. లక్ష్మీనరసింహారెడ్డి (కమ్యూ) ఈ భూమిశిస్తు హెచ్చింపు ప్రతిపాదన వల్ల రైతాంగం చాలా ఆందోళన చెందుతున్నదని ఈ అదనపు పన్నును వారు చెల్లించలేదని అన్నారు.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (కాం) భూమిపై అదనపు పన్ను వేయడము న్యాయంకాదన్నారు- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగు రైతుల అనిష్టతను ప్రభుత్వం కొనితెచ్చుకోరాదని దీనికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం వాడిన్య పంటలపైపన్నును ఉంచవచ్చని ఐస్సరకాలా జాతీయం చేయని స్థలాలలో ఐస్సురూట్లవేలం చేయవలెనని తెలంగాణా స్థాయిలో ఆంధ్రలో తరి భూములపై పన్ను పెంచాలని కోరారు. శ్రీ జి. బ్రహ్మయ్య (కాం) భూమిశిస్తు హెచ్చింపు ప్రతిపాదనను సమర్థించారు. ప్రభుత్వం మూడవ ప్రణాళిక లక్ష్యాలు సాధించవలసి ఉన్నదని అందుకై అదనపు ఆదాయ మార్గాల వెదకాలని రైతుల పరిస్థితులు గమనార్హంగా బాగుపడినా గడచిన కొన్ని సంవత్సరాలనుండి భూమిశిస్తు పెంచబడలేదని అన్నారు. ఇంకా వీరు ప్రభుత్వ మద్యనిషేధ విధానాన్ని సమర్థించారు. అక్కడక్కడ బాటుసారా ఉత్పత్తిచేయబడుతున్నంత మాత్రానమద్యనిషేధంవల్లనే విఫలమైనట్లు కాదని మద్యనిషేధంవల్లనే గ్రామీణ ప్రాంతాలలో పేదప్రజలు మరియు గ్రామికులపరిస్థితులు బాగైనదన్నారు-

శ్రీమతి ఎం-సుమిత్రాదేవి భూమిశిస్తు హెచ్చింపువల్ల వ్యవసాయఉత్పత్తి తీవ్రంగా దెబ్బతింటుందన్నారు-

శ్రీమతి ఎం-సుమిత్రాదేవి భూమిశిస్తు హెచ్చింపువల్ల వ్యవసాయఉత్పత్తి తీవ్రంగా దెబ్బతింటుందన్నారు-

మంగళగిరిక్షయఆస్పత్రి

40 పడకల వార్డుకు కేంద్ర ఆరోగ్యఉపమంత్రిచే శంకుస్థాపన

గుంటూరు, జులై 4

కొద్ది సంవత్సరాలలో మద్రాస్ హైద్రాబాద్ కేరళలలో ఔషధ ఉత్పత్తి కర్మాగారాలు పనిచేయడం ప్రారంభించడంతో తయనివారక ఔషధాలను ప్రభుత్వం చాలా స్వల్ప ధరలకు విక్రయించగలుగుతుందని కేంద్ర ఆరోగ్య ఉపమంత్రి కర్నల్ డి.ఎస్. రాజు నిన్న ఇక్కడ తెలిపారు.

మంగళగిరి క్షయ ఆస్పత్రిలో నలుబది పడకల వార్డుకు శంకుస్థాపనచేస్తూ వీరు మనదేశంలో ఇరువది లక్షల క్షయరోగులున్నారని వీరిలో ఐదు లక్షలమందికే ఆస్పత్రి చికిత్స అవసరమని మిగతా వారు ఇండ్లలో ఉండి వైద్యం చేయించుకోవచ్చునన్నారు.

క్షయవ్యాధి మన దేశపు పేదతనానికి నిదర్శనమని ఈ వ్యాధి నిర్మూలనకు గట్టి కృషి జరుగాలని కర్నల్ డి. ఎస్. రాజు కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర మెడికల్ సర్వీసెస్ డైరెక్టర్ మేజర్ కె. ఎస్ రావు ప్రభుత్వం క్షయనిరోధక ఔషధాల ఉత్పత్తికి పూనుకోవాలన్నారు.

సింగపూర్ ప్రభుత్వ పక్షం మెజార్టీ కోల్పోయింది

సింగపూర్, జులై 4

సింగపూర్‌లోని రూలింగ్ పీపుల్స్ చర్యా పార్టీప్రభుత్వం గత రాత్రి శాసనసభలో మెజార్టీని కోల్పోయినది. ఒక స్త్రీ పక్ష రాబు ప్రభుత్వ పక్షానికి రాజీనామాయిచ్చి ప్రతిపక్షాలలో చేరినందున ప్రభుత్వపక్షం సంఖ్య 25కు తగ్గి ప్రతిపక్షాలసంఖ్య 28కు పెరిగింది-

అస్సాంలో మరికొన్ని మరణాలు

గౌహతి, జులై 4

మంగ్లాదేవి పట్టణానికి ఆరుమైళ్ళ దూరంలోగల కాజిలో వావద్ద వరద నీటిలో బోటుబోల్టుకొనిపోయి దానిలోగల ఐదుగురు నీటబడి చనిపోయారు. ఇప్లాంపూర్ వద్ద వరద నీటిలో పడుసంవత్సరాల బాలికశవం కాన్పించింది.

రాష్ట్ర జైళ్ల పరిస్థితులపై అసెంబ్లీలో ప్రసంగాలు

జైళ్ల డిమాండ్ల చర్చ సందర్భంలో

హైదరాబాద్, జులై 4

రాష్ట్ర అసెంబ్లీలో న్యాయశాఖ మంత్రి శ్రీ వి. వి. నరసింహారావు నిన్న జైళ్ళ నిర్వహణ పద్దును ప్రతిపాదించారు. ఈ సందర్భంలో జరిగిన చర్చలో అసెంబ్లీ ప్రతిపక్ష ఉపనాయకుడు శ్రీ తరిమెల నాగిరెడ్డి పాల్గొంటూ ప్రభుత్వానికిచెందిన వివిధశాఖల నిర్వహణ నివేదికలను పూర్వ ఆంధ్ర రాష్ట్రంలో శాసనసభ్యులకు సరఫరా చేసే పాంప్రదాయం అమలులో వుండేదని దానిని తిరిగి పునరుద్ధరించవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ యేర్పాటువల్ల సభ్యులు శాఖల నిర్వహణ నివేదికలను చదివి తమకుతోచిన నిర్మాణాత్మకమైన సూచనలు చేయడానికి గతంలో వీలుండేదని ఆయన చెప్పారు. శ్రీ వాగిరెడ్డి రాజమండ్రి సెంట్రల్ జైలు ఒక భూతలనరకంగా వర్ణిస్తూ అక్కడి సూపరింటెండెంటుపై చేసిన ఆరోపణలను విచారించి ఆయనను బదిలీచేశారని విని సంతోషిస్తున్నామన్నారు.

ఆంధ్ర-తెలంగాణా ప్రాంతాలలో విడివిడిగా అమలు పరచబడుతున్న జైళ్ళ మాన్యుయెల్లను క్రోడీకరిస్తూ కొత్తగా తయారుచేసే సమీకృతజైళ్ళ మాన్యుయెల్ సృజనాత్మకంగా వుండగలదన్న ఆశాభావాన్ని ఆయనవ్యక్తం చేశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (పజాపార్టీ) మాట్లాడుతూ ఆంధ్ర ప్రాంతపు జైళ్ళలో వుపయోగించబడుతున్న యినుప వంటపాత్రలను తీసివేయవలసిందని ప్రభుత్వానికి సూచించారు. ఈ పాత్రలు ఖైదీల ఆరోగ్యమునకు హానికలిగిస్తున్నాయనిఆయనచెప్పారు.

(చివరపేజీ చూడుడు)

అస్సాంలో పరదలవల్ల మృతులు

గౌహతి, జులై 4

అస్సాం లోయలో బ్రహ్మపుత్ర దాని ఉపనదుల పొంగువల్ల ఏర్పడిన వరదలలో ఇంతవరకు 49 మంది మనుషులు కాలారు. వాల్ చారి (కామరూప్)లో ఒకరు సోకో సాల్మారా (గోల్పారా జిల్లా)లో ఒకరు చనిపోయారు. బ్రహ్మపుత్రా నదివరదలకు దుర్భిక్ష దినిజన్‌లో 80 వేల మంది ప్రజలు గురైనారు.

నదిలో ఖండికొట్టుకోపోయి ఏడుగురి మృతి

వాగపూర్, జులై 4

అమరావతి జిల్లా మోర్షి తాలూకాలో చూడామణి నదిలో ఒక ఎద్దుల బండి కొట్టుకోపోవడంతో దానిలోగల పదముగ్గురు వ్యవసాయ కార్మికులలో ఏడుగురు నీటి దాపుకు పాల్పడినారు. ఇంకో ముగ్గురు కార్మికులు ఏమైనదీ ఇంకా జాడతెలియలేదు. మిగతావారు ఈదుకొంటూ వొడ్డుకు చేరుకున్నారు. ఈ కార్మికులు తమ బండిలో నదిలోకి ప్రవేశించినప్పుడు నీరు కొద్దిగానే ఉండెనట. బండి నది మధ్యకు రాగానే ప్రవాహవేగం పెరిగి బండి తలక్రిందులై నది నీళ్ళలో కొట్టుకోవస్తున్న కొన్ని చెట్లుగూడా బండికి తగిలినవి.

భారతదేశానికి పశ్చిమ జర్మనీ ఆర్థిక సహాయం

ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, జులై 4

భారతదేశ తృతీయ పంచవర్ష ప్రణాళికకు పశ్చిమజర్మనీ మరో 10 కోట్ల డయమ్కం (రు. 11.9 కోట్లు) ధనసహాయముచేస్తూ జూన్ 29న ఉభయదేశాల ప్రతినిధులు ఒక ఒప్పందముపై సంతకాలు చేశారు. భారతదేశములోని ప్రాజెక్టుల పంపిణీ కవసరమైన, పారిశ్రామిక యంత్రాలు, విడిభాగాల కొనుగోలుకు ఈ మొత్తము వినియోగించబడుతుంది- తృతీయ ప్రణాళిక ద్వితీయ సంవత్సరానికి పశ్చిమజర్మనీ యివ్వ అంగీకరించిన 5 కోట్ల డయ్యం లోనూ పై మొత్తము ఒకభాగము- ఈ 10 కోట్ల డయ్యముల ఋణానికి పాలుకు మాటికి 3 వంతులు వడ్డీ వుంటుంది. దీనిని 20 సంవత్సరాలలోగా చెల్లించాలి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వెచ్చించిన మొత్తాలు

శాసన మండలిలో రాష్ట్ర మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి వివరణ

హైదరాబాద్, జులై 4

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకొరకు 1960-61 లో రూ 998.95 లక్షలు, 1961-62 లో రూ 999.87 లక్షలు వెచ్చించబడ్డాయని నేడు రాష్ట్రశాసన మండలి ప్రశ్నోత్తరాల సమయంలో సీటివనరులు, విద్యుచ్ఛక్తిశాఖలమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి శ్రీడి-వి-సుబ్బారావు ప్రశ్నకు తెల్పిన జవాబులో వివరించారు- 1962-63 లో రూ 100 లక్షలు ఖర్చుచేయటం జరుగుతుందని ఆయన తెల్పారు-

ఈ సందర్భంలో కేంద్ర ప్రభుత్వం నుంచి 1960-61 లో రూ 6 వందల లక్షలు, 1961-62 లో రూ వెయ్యి లక్షలు 1962-63 లో రూ వెయ్యి లక్షలు, రాష్ట్ర ప్రభుత్వానికి ఋణరూపంలో ఆర్థిక సహాయం లభించిందన్నారు- రాష్ట్ర ప్రభుత్వమునకు చెందిన శాఖల మిగులు ద్రవ్య నిధుల నుంచి రూ 2 వందల లక్షలను 1960-61 లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కొరకు ప్రత్యేకించటం జరిగిందని రాష్ట్రమంత్రి శ్రీ ఎ- సి- సుబ్బారెడ్డి తెలియజేశారు-

తిరుపతిలో వ్యవసాయ కళాశాల

తిరుపతిలో వ్యవసాయ కళాశాల నెలకొల్పుటకు రూ 29.50 లక్షలు ఖర్చుకాగలదని అంచనా వేయబడిందని వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఎ- బలరామరెడ్డి శ్రీ ఆది శేషవులు నాయుడు ప్రశ్నకు జవాబుచెప్పారు- ఈ కళాశాలలో చదువు విద్యార్థులకు గృహవసతి కల్పించుటకై హాస్టళ్ళు నిర్మించుటకు రూ 6 లక్షలు వ్యయమవుతుందని ఆయన అన్నారు-

వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్లు ఉద్యోగ విధులను గురించి రాష్ట్ర మంత్రి శ్రీ ఎ- బలరామరెడ్డి యిలా వివరించారు-వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్లు, ఫీల్డుమెన్, మేస్త్రీలకు పని విషయంలో తగు సూచనలు యిస్తూ వారి కార్యకలాపాలను గమనించటమేకాక డిపోలలో వుంచబడ్డ వస్తువులకు జవాబుదారీవహిస్తూవుంటారు. పొలాలలో జరిగే పనికి ప్లానులు తయారుచేసి అక్కడ జరుగు పనిని అంచనా వేస్తుంటారు- అవసరమైన వ్యవసాయవృత్తి పరికరాలు పరఫరా చేయుటకై రైతులతో సన్నిహిత సంబంధాలను కలిగి వుంటారు- తదితర వ్యవసాయశాఖాధికారులకు రైతులకు మధ్య సంధానకర్తలుగా ప్రతినిధులుగా వ్యవహరిస్తుంటారు-





ఇండియా
సూపర్
ఆల్ పర్పస్

ఎక్కువ పొదుపు
అత్యంత నమ్మిక
ఎక్కువ మైళ్లు

ఇండియా టైర్ అండ్ రబ్బర్ కం. (ఇండియా) ప్రై. లి.,

maa IT-1091 TEL

నేడు
సా॥ 2-30 గం.
ప్రత్యేక మ్యాట్నీలు.

రాజ పుత్రి రహస్యం

(తెలుగు)

కా॥ అంజలీదేవి, శాంతిచంద్రన్.

కమల్ టాకీస్

బాదర్ ఘాట్ ఫోన్ నెం: 61525.

కుళక్రోధి సంవత్సర ఆషాఢ శుక్ల తదియ
తా 7-18 ఆ॥ వేకు సా॥ 4-29
ఉ॥ వే॥ 6-14 వరకు
(శాలివాహన శకము: 1884)
5-7-1962 గురువారము

"తన యాత్రకుఁ గా
నశనము గొనుఁ యార్జ
మ. గాఁ గొనండు
గోరఁడు [illegible] బున
బానిసానిసమ్మెయు
మునియుదరద్వార
మోపి మూసెనగాదే."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

5 జులై 1962
గురువారము

ఆంధ్ర ప్రదేశ్‌లో పరిశ్రమలు

—o—

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము పారిశ్రామిక రంగములో చాల వెనుకబడియున్న దన్న సత్యము అందరికి తెలిసియే యున్నది. ఈ విషయము పత్రికల ద్వారా, వేదికల ద్వారా పలుమార్లు ఉద్ఘాటించ బడినది. శాసనసభలో అన్ని పక్షాల ప్రతినిధులు దీనిని గూర్చి అనేక పర్యాయములు విమర్శించి యున్నారు. కాని యిప్పటివరకును యిందువలన సత్ఫలితాలేమియును కలుగలేదు. ఈ పరిస్థితిని గూర్చి బాధ్యత గలవారు పరిశీలించి అధికారములో నున్నవారు ఆలోచించి అవసరమైన చర్యలను తీసికొనవలసి యుండును. పొరుగు రాష్ట్రాలలో చాల అభివృద్ధి జరిగినది. గడచిన పది, పదకొండు సంవత్సరాలలో మైసూరు, మదరాసు రాష్ట్రాలలో పారిశ్రామికముగా అపారమైన అభివృద్ధి జరిగినది. కాని యీ కాలమున మన రాష్ట్రములో జరిగిన అభివృద్ధి మాత్రము శూన్యమనియే చెప్పకతప్పదు. ఈవాడు మన రాష్ట్రములో పూర్వపు నైజాము ప్రభుత్వము స్థాపించిన కొన్ని పరిశ్రమలు తప్ప తరువాత స్థాపించిన పరిశ్రమలేమియును కనిపించుటలేదు. ఇటీవలనే అనగా మూడవ పంచవర్ష ప్రణాళిక మొదటి సంవత్సరములో హైదరాబాదు నగర పరిసరాలందు రెండు ముఖ్యమైన పరిశ్రమల స్థాపించవలెనని నిశ్చయించి ప్రాతిపదికమైనయే ర్పాటులను చేయుట ప్రారంభమైనది. కాని యింతమాత్రానికి గడచిన కొన్ని సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయము తొలగించబడజాలదు. కావున ఇతోధికముగా పారిశ్రామికాభివృద్ధిని సాధించుటకు ప్రభుత్వస్థాయిలో ప్రత్యేకమైన కృషి జరుగవలసి యుండును. ఇతర రాష్ట్రాలు కేంద్రానికి నచ్చజెప్పి కావలసిన సహాయము పొందుచుండగా మనము ఆ పనిలో యెందుకు కృతకృత్యులము కాలేకపోవుచున్నామో బాగుగా ఆలోచించుకొని కార్య సాధన దృఢదృఢముతో ముందడుగు వేయవలసి యుండును.

ఆంధ్రప్రదేశ్ శాసనసభలో బడ్జెట్‌పై జరిగిన సాధారణ చర్చకు సమాధానము నిచ్చుచు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము పారిశ్రామికముగా వెనుకబడినదనియు, ఇందుకు కారణము కేంద్రము నుండి తగు సహాయము లభించకపోవుటయే ననియు ఆర్థిక మంత్రిగారు ఉద్ఘాటించినారు. తమ ప్రసంగములో ఆర్థిక మంత్రిగారు వెల్లడిచేసిన సంగతులు గమనించదగి యున్నవి. మొదటి రెండు ప్రణాళికలలో మన రాష్ట్రానికి కేంద్రము యెటువంటి సహాయము చేయలేదని ఆర్థిక మంత్రిగారు తెలిపినారు. ఈ మధ్య కొన్ని పరిశ్రమలు ప్రారంభించుట జరిగినప్పటికిని పబ్లిక్ రంగములో పెద్ద పరిశ్రమల స్థాపనకు యేమియును అవకాశము కల్పించలేదని ఆర్థిక మంత్రిగారు స్పష్టము చేసినారు. భిన్న ప్రాంతాల మధ్య పారిశ్రామికాభివృద్ధిలో గల వ్యత్యాసాలను తొలగించవలసి యుండునని ఆర్థిక మంత్రిగారు నొక్కి చెప్పినారు. అంతేకాదు; జాతీయాభివృద్ధి మండలి సమావేశములో ముఖ్యమంత్రిగారు యీ విషయమై ప్రస్తావించి ఆంధ్ర ప్రదేశ్‌లో జరుగవలసిన పారిశ్రామికాభివృద్ధిని గూర్చి ఉద్ఘాటించినప్పటికిని ఫలితము మాత్రము యేమియును కలుగలేదని స్వయముగా ఆర్థికమంత్రిగారే శాసనసభలో తెలియజేయుటగమనించదగి యున్నది. ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రప్రభుత్వము సవతితల్లి ప్రేమ చూపుచున్నదని కూడ ఆర్థిక మంత్రిగారు గట్టిగా నొక్కిచెప్పినారు. కేంద్ర ప్రభుత్వము యీ సంగతులను గమనించి ఆంధ్ర ప్రదేశ్‌లో పారిశ్రామికాభివృద్ధిని సంపూర్ణముగా ప్రోత్సహించి యింతకు ముందు జరిగిన అన్యాయమును తొలగించుటకు మూడవ ప్రణాళికలో అవసరమైన చర్యలను తీసికొనవలసియుండును. రాష్ట్ర ప్రభుత్వము గూడ కేంద్రానికి నచ్చచెప్పుటకు మరొకమారు శక్తివంచన లేక కృషి గావించవలసి యుండును.

మన రాష్ట్రములో పారిశ్రామికాభివృద్ధికిగల అవకాశాలను నిపుణులచేత పరిశీలింపజేసి ఒక బ్లూ ప్రింట్‌ను సిద్ధము చేయించవలెనని మేము యింతకుముందు నాలుగైదుసార్లు సూచించినాము. కానియిప్పటివరకు యీ విషయమై యేవిధమైన చర్యను తీసికొనినట్లు కానరాదు. అవసరమైనచో నిపుణుడైన ప్రత్యేక ఉద్యోగిని ఒకరిని యిందుకు నియమించి నిర్ణీత కాలములో వివరాలతో కూడిన నివేదికను సిద్ధము చేయించవలసి యుండును. ఈ నివేదిక అందిన తరువాత సత్వర భవిష్యత్తులో మనము చేయవలసిన కృషిని నిర్ణయించుకొనవచ్చును. మొత్తముమీద పారిశ్రామికాభివృద్ధికరకు ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధతో తీవ్ర కృషిని గావించవలసి యుండును.

ప్రాచీన మృన్మయ పాత్రపై భారతీయ లేఖిని

దుషాంబే, జులై 4

గత పదాది ప్రాచీన పంతికెంట్ ప్రదేశంలో జరిగిన త్రవ్వకాలలో ధాన్యంతిలవ తేసే ఒక పెద్ద కుండ లభియటపడింది. దానిపై భారతీయ లిపిలో అక్షరాలున్నాయి. దీని ఆధారముగా సోవియట్ శాస్త్రజ్ఞులు ఈ ప్రాంతంలో భారతీయులు నివసించే వారని భావిస్తున్నారు. ఈ లేఖిని 6వ శతాబ్దానాటిది. భారత, మధ్య ఆసియా ప్రజలమధ్యగల ప్రాచీన సంబంధాలకు ఇదొక సుస్పష్ట సాక్ష్యం.

(టాస్)

యు.ఎస్. రాయబారి జాన్ కెన్నెత్ గాల్‌బ్రేత్ ఈనెల 2 వ తేదీన లేగుంపేట విమానాశ్రయంలో దిగినప్పుడు స్వాగతమివ్వబడిన దృశ్యం.

సహకార సేద్యంపై ప్రభుత్వ నిర్ణయాలు

హైదరాబాదు, జులై 4

సహకారవ్యవసాయం విషయంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యీ క్రింది విధానాలను నిర్ణయించింది.

సహకార వ్యవసాయ సంఘాన్ని ప్రభుత్వం యీ క్రింది విధంగా నిర్వచించింది.

భూములను ఒకచోటచేర్చి మానవ శక్తితో లభించే వనరులను ఉపయోగించుకోడానికి యేర్పడిన వ్యవసాయదారుల స్వచ్ఛంద సంఘమే సహకార వ్యవసాయ సంఘం. వ్యవసాయోత్పత్తిని, ఉద్యోగాలను, ఆదాయాన్ని అధికం చేసే దృక్పథంతో అనేకమంది మెజార్టీ సభ్యులు యీ వ్యవసాయ క్షేత్రకార్యకలాపాలలోపాల్గొంటారు.

నిర్వహణ విధానం:

భూములను సమీకరించి వ్యవసాయ కార్యక్రమాల సాధకబాధకాలను, బాధ్యతగల సభ్యులందరూ వంచుకోవడం సహకార వ్యవసాయ సంఘము ముఖ్య లక్షణాలలో ఒకటవ విధానాన్ని ప్రభుత్వం ఆమోదించింది. పై నిబంధనలను పాటించని సహకార సేద్య సంఘాలు కౌలుదారీ సేద్య సంఘాలు సహకార వ్యవసాయ సంఘాలక్రిందకు రావు. అట్టివాటిని పై నిబంధనలు పాటించే సంఘాలుగాచేయడానికికృషి చేయాలి.

సహకార వ్యవసాయ సంఘాల నిర్వహణలో యెట్టి నిర్బంధం వుండరాదని ప్రభుత్వం అభిప్రాయపడింది.

ఈ సంఘంలో సభ్యత్వం ఇందులో పనిచేసేవారికి, మాత్రమే పరిమితం. అయితే ఈ నిబంధన అంగవైకల్యము వల్ల పనిచేయలేనివారికి, ప్రభుత్వోద్యోగులకు, యితర గ్రామాలలో భూములున్న వారికి వర్తించదు. ఈవిధమైన సభ్యుల సంఖ్య 1/4 వ వంతుకన్నా మించకూడదు. అంతేగాక వారి భూములు మొత్తం సంఘం భూములలో 50 శాతం మించకూడదు. ఒక సహకార వ్యవసాయ సంఘములో వ్యవసాయదారులు, భూములు లేని పేదవారు లేక యిరువురూ వారి విభజన యీ క్రింది రీతిగా వుంటుంది.

చిన్న వ్యవసాయదారులు:

మాగాణి గాని, మెట్ట గాని లేక రెండూ గాని ఐదెకరాలకు మించని వారు చిన్న వ్యవసాయదారుడు.

భూమి లేనివారు: యే విధమయిన భూమిలేనివారు భూమి లేని వాడుగా పరిగణింపబడతాడు.

సహకార సంఘానికి కనీసము 12 మంది సభ్యులు అవసరము.

క్షేత్ర పరిమాణం:

ఒక్కొక్క సహకార వ్యవసాయ క్షేత్రంలో 50 ఎకరాల మాగాణిగాని మూడు ఎకరాల మెట్టగాని కనీస పరిమాణంగా వుండవచ్చునని రాష్ట్రసహకార క్షేత్ర సలహా సంఘము చేసిన సిఫార్సును ప్రభుత్వం ఆమోదించింది. ఈ క్షేత్రాలలో మెట్ట, మాగాణి భూములు కలిసి వుండవచ్చు. అయితే ఒక యెకరం మాగాణి భూమికి రెండెకరాల మెట్ట భూమికి సమానముగా పరిగణింపబడుతుంది.

ఈ సంఘంలో చేరిన మూడేళ్ల తర్వాత మాత్రమే సభ్యత్వాన్ని ఉపసంహరించుకోవడానికి వీలౌతుంది.

భూములను సేకరించినందుకు, సహకార సంఘాలకు వచ్చే ఆదాయాన్ని సభ్యులకు పంచిపెట్టేవిషయం ఆయాసంఘాల ఆలోచనకువదలివేయాలని ప్రభుత్వం పరిశీలించింది. అయితే యీ విధంగా ఆదాయం నుంచి ఇచ్చే ప్రతిఫలం రాష్ట్రంలోని కౌలుదారీ చట్టాల క్రింద నిర్దేశించిన మొత్తాన్ని మించకూడదు.

ఈ సంఘాలకు వచ్చే లాభాన్నుంచి సభ్యులకిచ్చే బోనస్ తెల్లింపులకు సంబంధించిన నిబంధనలను ఆయా సంఘాల జనరల్ బాడీలే ఏర్పరచవచ్చు.

సభ్యులకు చెందిన పశువులను పొమగిని వాడుకున్నందుకు వారికిచ్చే ప్రతిఫలాన్ని నిర్ణయించడాన్ని ఆయా సంఘాలకే వదలివేశారు.

సహకార వ్యవసాయంలో భూమి కాలపరిక్షరణకు ప్రభుత్వంనిర్బంధంగా పెట్టకపోయినా సహకార వ్యవసాయాభివృద్ధికి కేవలం ప్రోత్సాహము లభిస్తుంది.

భూమి తనఖాలకు అధికారం:

సహకార వ్యవసాయ సంఘాలకు అవసరమయిన మధ్య, దీర్ఘ కాలిక ఆర్థిక సహాయాన్ని ఇవ్వడానికయి సంఘం అభివృద్ధికై సేకరించిన భూములను ఋణాలకై యీ సంఘం తనఖా పెట్టవచ్చునని సభ్యులకునచ్చజెప్పాలి ఇటువంటిఅధికారం సేకరించినపక్షంలో యీ సేకరించిన సమీకృత సహకార సంఘాల బిల్లు అమలులోకి రాగానే యీ సేకరించిన భూములపై చార్జి చేయవచ్చు. ఇలా చేయడానికి ఆ బిల్లులో వీలుంది.

సహాయక కార్యక్రమం: వివిధ పథకాలను అనుసరించి యిచ్చే సహాయక విషయాలు వ్యక్తులకన్నా సహకార సేద్య సంఘాలకు ప్రాధాన్యము యివ్వాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది. రాష్ట్ర సహకార సేద్య సలహా మండలికూడా ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధికై యిచ్చే సహాయ విషయంలో సహకార సేద్య సంఘాలకు వివిధ శాఖలు ప్రాధాన్యం యివ్వాలని సిఫారసు చేసింది. ప్రభుత్వం యీ సూచనను ఆమోదించింది. ప్రతిసహకార సంఘం వాటా ధనంలో రూ॥ 2000 లను ప్రభుత్వం విరాళముగా యిస్తుంది. పదిసంవత్సరాల తర్వాత దీనిని విరమించుకొంటుంది. యీ సేద్య సంఘాల డైరెక్టర్లలో యొకరినీ ప్రభుత్వంనామినేటుచేయదు.

రుణాలు:- సహకార ఆర్థిక సంస్థలు సహకార సేద్య సంఘాలకు స్వల్పకాలిక ఋణాలను యివ్వడం విషయంలో ప్రభుత్వం గ్యారంటీయివ్వాలనిరాష్ట్ర సహకార సేద్య సలహాను సూచనను ప్రభుత్వం ఆమోదించింది. ప్రతి సేద్య సంఘానికి సగటున రూ॥ 4000 ల దీర్ఘ మధ్యకాలిక ఋణాలను యివ్వడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది.

గోదాము:- పశువులకొట్టం నిర్మాణానికై ప్రతి సేద్య సంఘానికి రూ॥ 6000 లకు మించకుండా ఆర్థిక సహాయం చేయడానికి కూడా ప్రభుత్వం అంగీకరించింది. 25 శాతం సబ్సిడీగాను, 75 శాతం ఋణంగాను యీ సహాయాన్ని అందజేస్తారు. సహకార సేద్య సంఘం నిర్వహణకై 3 నుంచి 5 సంవత్సరాల కాలంలో ప్రతిసంవత్సరం రూ. 1200 లకు మించకుండా సబ్సిడీగా ప్రభుత్వం గ్రాంటు ఇస్తుంది సహకార సేద్య సంఘంలోని ఉత్సాహం, అభిరుచిగల సభ్యులను యెన్నిక చేసి శిక్షణయిచ్చే సిఫారసులను కూడా ప్రభుత్వం ఆమోదించింది.

కార్య నిర్వహణ యేర్పాట్లు:- జిల్లాలోని యితర సహకార సంఘాల వ్యవహారాలతోపాటు జిల్లాలోని సహకార సేద్య సంఘం విషయాలను కూడా జిల్లా సహకార సంఘాలు చూడాలని భారతప్రభుత్వం నిశ్చయించింది. పారిశ్రమిక దళాలలో ఉన్న యీ సేద్య సంఘాలు సహకార శాఖ ఆధ్వర్యంలో పని చేయాలని జిల్లాసహకార సంఘాలకు వీటిని పనిని పెట్టవద్దని రాష్ట్ర ప్రభుత్వం భావించింది.

శాఖాక లక్ష్యాలు:- మూడవప్రణాళికా కాలంలో ప్రతిజిల్లాలో యెన్నిక చేసిన సమాజాభివృద్ధి మండలిలో ఒక ప్రాజెక్టు చొప్పున ప్రణాళికా యుక్తమయిన 20 ప్రాజెక్టులను యేర్పాటు చేయాలని భారత ప్రభుత్వం ఆదేశించింది 1961 - 62 వ సంవత్సరములో యేర్పాటు చేసు తలపెట్టిన 8 పాయిలెటు ప్రాజెక్టులతో పాటు మొత్తము 10 పాయిలెటుప్రాజెక్టులను 1962-63 సంవత్సరంలో ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది ప్రతి పాయిలెటు ప్రాజెక్టుక్రింద 5 సహకార సేద్య సంఘాలు ఉంటాయి. యీ దళములో యీవిషయమై ఒక శాసనంచేయాల్సిన అవసరంలేదని ప్రభుత్వం భావించింది.

హైదరాబాదు ఎగ్జిబిషన్ కమిటీ నూతన పాలకవర్గం

హైదరాబాద్, జులై 4

హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్‌సంస్థ నూతన పాలకవర్గానికి ఈక్రిందివారు ఎన్నికయినారు:

అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు రాష్ట్ర లఘువరిశ్రమలమంత్రి డా॥ ఎం.ఎస్. లక్ష్మీనర్సయ్య, సేల్స్‌టాక్స్ అప్పెలేటు ట్రిబ్యునల్ సభ్యులు శ్రీ శంకర్ జీ, గౌరవకార్యదర్శి శ్రీ వి. దయాకర్ శాస్త్రి, గౌరవ సహాయ కార్యదర్శి శ్రీ రంజిత్‌సింగ్, గౌరవ కోశాధ్యక్షులు జనాబ్ అబ్దుల్ జబ్బార్ ఫరూకీ (ఉస్మానియా రీడర్).

ఈక్రిందివారు సభ్యులుగా ఎన్నికైనారు:

రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి, ప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖలమంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి భవనాలు కమ్యూనికేషన్‌ల శాఖ మంత్రి జనాబ్ మీర్ అహ్మద్ అలీఖాన్, విద్యాశాఖకార్యదర్శి శ్రీ ఎల్.ఎస్. గుప్త, శ్రీ ఎ రంగారావు (అడ్వొకేటు), శ్రీ యం. నరసింగరావు [కార్పొరేషన్ రిజిస్ట్రార్]. ఎకనమిక్ కమిటీ ప్రతినిధులు శ్రీ బి. జయసేన [ఎ.పి.ఎస్-ఆర్.టి.సి. అకౌంట్సు ఆఫీసర్], శ్రీ మోహన్ రెడ్డి శ్రీ భగవాన్ సింగ్. పర్యాటకశాఖ నియమితులయిన సభ్యులు రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి శ్రీ బి. రామచంద్రరావు రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖల డైరెక్టరు శ్రీ సి.ఎన్. [illegible] శ్రీ.

హిందీ-ఉర్దూలలో ప్రసంగించే అవకాశం

అసెంబ్లీలో కల్పించబడుతుందని సభాపతి ప్రకటన

హైదరాబాదు, జులై 4

అసెంబ్లీలో, సభ్యులు తెలుగు ఇంగ్లీషు భాషలలోనేకాక ఉర్దూ హిందీ భాషలలోకూడ మాట్లాడుటకు అనుమతి యివ్వబడుతుందని సభాపతి శ్రీ వి. సుబ్బారెడ్డి నిన్న శాసనసభలో ఒక ప్రకటన చేశారు. హిందీ ఉర్దూ భాషలలోవచ్చే అమెండ్ మెంట్లు నోటీసులు లాంటివి ఆంధ్ర ఆంగ్లములలో అనువాదంచేసి ఇవ్వబడతాయని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు-

మూడుంపావు శాతం వడ్డీగల ఋణ పత్రాలు

న్యూఢిల్లీ, జులై 4

నూటికి మూడుంపావు వంతులు వడ్డీగలిగిన 1962 వ సంవత్సరపు కాండుల మింజమరె తెల్లించ వలసిన బాకీలో మిగిలిన మొత్తం 1962 జులై 16 న తిరిగి యిచ్చివేయబడుతుందనీ, ఆ మొత్తంపై ఆ తేదీనుంచి వడ్డీఇవ్వరనీ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాలు ఆర్థిక వ్యవహారాల శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేసినది. ఆ ప్రకటనలో యింకా యిలా ఉంది: పై గడువు తేదీన సొమ్ము వాపసు యివ్వడానికి వీలుగా ఋణపత్రాలను పబ్లిక్ డెట్ కార్యాలయం బెంగళూరు లేక స్టేటు బ్యాంకాఫ్ ఇండియా బ్రాంచీలలో 1962 జులై 9 వ గానీ ఆ తర్వాతగానీ దాఖలుచేయాలి. పూర్తి వివరాలకు పైన ఉదాహరించిన ఏ కార్యాలయానికయినా వ్రాసి తెలుసుకోవచ్చును.

లెటు ప్రాజెక్టులతో పాటు మొత్తము 10 పాయిలెటుప్రాజెక్టులను 1962-63 సంవత్సరంలో ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది ప్రతి పాయిలెటు ప్రాజెక్టుక్రింద 5 సహకార సేద్య సంఘాలు ఉంటాయి. యీ దళములో యీవిషయమై ఒక శాసనంచేయాల్సిన అవసరంలేదని ప్రభుత్వం భావించింది-

93 కేసులలో బహిరంగ విచారణలు

మే నెలలో ప్రత్యేక పోలీసుశాఖ కృషి

న్యూఢిల్లీ, జులై 4

కేంద్ర దేశీయాంగమంత్రిత్వ శాఖకు చెందిన ప్రత్యేక పోలీసు శాఖ 1962 మే నెలలో 93 కేసుల విషయంలో బహిరంగ విచారణలు జరిపింది. వలపన్ని లంచం పుచ్చుకుంటుండగా పట్టుకున్న 5 కేసులుకూడావాటిలో చేరివున్నాయి.

పదముగ్గురు గెజిటెడు ఉద్యోగులతోసహా 180 మంది ప్రభుత్వోద్యోగులు ఆ నేరాలతో సంబంధం కలిగి వున్నారు.

ఒక గెజిటెడు ఉద్యోగి 11 మంది యితర ప్రభుత్వోద్యోగులు, యిద్దరు విదేశీయులకు బాలుగు సంవత్సరాల వరకూ శిక్ష, రు. 4780 రూపాయలు మొత్తం జరిమానా విధించబడ్డాయి. బల్వంత్‌సింగు అన్న విదేశీయుడికి 4 సంవత్సరాల శిక్ష, రు. 1625 జరిమానా విధించబడ్డాయి. ఆయన పూర్తిచేసిన అనేక దొంగ మనీ ఆర్డరు ఫారములను పోస్టాఫీసులలో ఏదోవిధంగా ప్రవేశపెట్టి, బాటి ఆధారంగా సొమ్ముపుచ్చుకున్నాడు. లెక్స్ టైల్ కమీషనరు ప్రాంతీయ కార్యాలయం అసిస్టెంటు డైరెక్టరు హిమాంగుమార్ భట్టాచారీకి, అప్పర్ డివిజను గుమాస్తామహారంజన్ దత్తాలు రు. 2000 వైగా దుర్వినియోగం చేసినందుకు రెండేళ్ళ కఠినశిక్ష విధించబడింది.

కేంద్ర పన్నుల వర్క్సుశాఖ సూపరింటెండింగు ఇంజనీరింగు కార్యాలయములో అప్పర్ డివిజను గుమాస్తా బి.పి. భరద్వాజ్ 50 రూపాయలు లంచం తీసుకున్నందుకు 10 నెలలు కఠినశిక్ష, 400 రూపాయలు జరిమానా విధించారు.

వైమానిక దళం కాంటీన్ సేల్సుమన్ గుల్జారాసింగు రు. 2700 విలువగల స్టోవ్సును దుర్వినియోగపరిచినందుకు రు 2000 జరిమానా, ఒక సంవత్సరం కఠినశిక్ష విధించబడ్డాయి.

లంచగొండితనం, అవినీతి, మోసం మొదలయిన నేరాలకు30 మందిప్రభుత్వోద్యోగులపైన దర్యాప్తు పూర్తిచేసి నేరారోపణ పత్రాలు దాఖలుచేశారు. తూర్పు రైల్వేకు చెందిన ఒకస్టేషను మాస్టరు 80 రూపాయల లంచంతీసికొని తీసుకుని అధికారరీత్యా సహాయము చేశాడు. సి.పి డబ్లు.డి.కి చెందిన ఒక సెక్షను ఆఫీసరు, ఒక కంట్రాక్టరు 60 టన్నులు ఉక్కును దుర్వినియోగము చేశారు-

నలుగురు గెజిటెడు ఉద్యోగులతో సహా 88 మంది ప్రభుత్వోద్యోగులపై ఆయా ప్రభుత్వశాఖలద్వారాచర్యలు తీసుకోడం జరిగింది. వారిలో ఇద్దరిని బర్తరఫ్ చేశారు. నలుగురిని పర్యవసుమంచి తొలగించారు. 68 మంది ప్రభుత్వోద్యోగులవిషయంసముచితచర్యలు తీసుకోడానికి ఆయా శాఖలకుతోండమయినది.

నౌకాదళ ప్రధానాధికారి సోమన్

విశాఖపట్నం జులై 8

భారత నౌకాదళ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ బి.ఎస్. సోమన్ పతీపమేశంగా ఢిల్లీనుండి ప్రత్యేక విమానంలో ఇక్కడికి వచ్చారు. వీరు మూడు రోజులుండి ఇక్కడి నౌకా పరిశ్రమలను సంస్థలను దర్శించగలరు-

హసన్ పర్తి పంచాయతీ సమితి ప్రారంభోత్సవం

రాష్ట్ర ప్రణాళికల మంత్రిచే

వరంగల్, జులై 4

రాష్ట్ర ప్రణాళికలు పంచాయతీరాజ్ శాఖల మంత్రి డా.ఎం.చెన్నారెడ్డి యీ నెల 1 న హసన్‌పర్తి పంచాయతీ సమితి ప్రారంభోత్సవం చేశారు సమితి ప్రారంభోత్సవమునకు రాష్ట్ర మంత్రి డా చెన్నారెడ్డి యీ సందర్భంలో యేర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సందర్శించారు. ప్రారంభోత్సవ సభకు శ్రీ టి. హయగ్రీవాచారి ఎం.ఎల్.ఏ. అధ్యక్షత వహించారు. ప్రణాళికల మంత్రి తమ ప్రసంగంలో యీ జిల్లాకు వచ్చే యేడాదిలో మంజూరయ్యే 12 లక్షల రూపాయలను స్థానిక అవసరాలను దృష్టిలో వుంచుకొని యీ జిల్లాకు ప్రణాళికలు రూపొందించవలసిన అవసరమున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. రాష్ట్ర మంత్రి డా. చెన్నారెడ్డి ప్రసంగించి తర్వాత వరంగల్ జిల్లా కలెక్టర్ ఉపన్యసించారు.

నాకు వ్యతిరేకంగా యేమీలేదు

డా॥ బూర్గుల నివేదికపై మధ్యప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని అభిప్రాయం

భోపాల్, జులై 4

ఈ రాష్ట్రంలో జరిగిన 3వ జనరల్ ఎన్నికలలో పోటీచేసిన కాంగ్రెస్ అభ్యర్థులు పరాజితులు కావడానికిగల కారణాలను విచారించి కాంగ్రెసు అధిష్ఠానవర్గానికి డా. బూర్గుల రామకృష్ణారావు అందజేసిన నివేదికలో తనకు వ్యతిరేకంగా ఏమీ రాయలేదని మధ్యప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మూల్‌చంద్ దేశ్‌లాహెరా మొన్న యిక్కడ విలేకరులకు తెలియచేశారు. ఆయన ఢిల్లీ నుంచి తిరిగివచ్చిన మీదట పత్రికా విలేకరులతో మాట్లాడుతూ డా॥ బూర్గుల నివేదికను ప్రస్తావించి ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగా వ్యవహరిస్తున్న వ్యక్తి అధికారంలో వున్నంతవరకు కాంగ్రెసు వాదులలో ఐక్యతాభావమనేది ఉండదన్న అభిప్రాయం రాష్ట్ర కాంగ్రెసు వారిలో కొందరు వ్యక్తపరచినట్లు దానిలో తెలుపబడిందన్నారు.

డా॥ బూర్గుల రామకృష్ణారావు తమ నివేదికలో పంచశ్రేయస్సు దృష్ట్యా రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులుగావున్న వ్యక్తి అక్షేత్రికంగా తన పదవికి రాజీనామాయిచ్చి కైదొలగటం మంచిదన్న సూచన మాత్రము చేశారని శ్రీ దేశ్‌లాహెరా తెలిపారు. అయితే రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్ష పదవికి తాము రాజీనామా యివ్వాలన్న ప్రతిపాదన ఢిల్లీలో జరిగిన పదుగురు సభ్యులతోకూడిన కమిటీ సమావేశంలో రాలేదని ఆయన వివరించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రాన్ని కాంగ్రెసు వ్యవహారాలను పరిశీలించుటకయి ఎ. ఐ- సి- సి- నియమించిన 7 గురు సభ్యులు గల ఉపసంఘం పంపిన వర్తమానంపై గత గురువారంనాడు శ్రీ లాహెరా ఢిల్లీ వెళ్లారు.

డా॥ బూర్గుల నివేదికను పరిశీలించుటకయి గతశనివారం ఇందూరులో యీ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది.

ఢిల్లీలో వుండగా తాము ప్రధాని నెహ్రూ కేంద్ర దేశీయవ్యవహారాల శాఖమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి శ్రీమతి ఇందిరాగాంధి ఎ.ఐ.సి.సి. కి చెందిన యిద్దరు కార్యదర్శులను తదితర కాంగ్రెసు పెద్దలను కలుసుకొన్నామని శ్రీ లాహెరా చెప్పి తాము ప్రధాని శ్రీ నెహ్రూతో జరిపిన సంభాషణలు సంతృప్తికరంగా వున్నాయన్నారు.

విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ దేశ్‌లాహెరా యిచ్చిన జవాబులో తనసుగురించి డా॥బూర్గుల నివేదికలోపేర్కొనబడ్డ అంశాలు చదివి వినిపించటం జరిగిందని తెలియజేస్తూ కమిటీ సభ్యులు అడిగిన ప్రశ్నవ్యక్తిపాన్ని వెల్లడించ నిరాకరించారు కాంగ్రెసు నాయకులతో తాము జరిపిన సంభాషణలవల్ల సంతృప్తి ప్రభావాన్ని ఆయన వ్యక్తంచేశారు.

డా॥ బూర్గుల రామకృష్ణారావు కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి అందజేసిన నివేదిక పాఠాంశమును త్వరలో తాము తెప్పించుకొంటామని శ్రీ లాహెరా చెప్పారు. డా॥ కట్జూ రాష్ట్ర అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ నాయకత్వం వహించుటకు తిరిగి రావటము జరుగుతుందాఅని విలేకరులడిగిన ప్రశ్నకు శ్రీ దేశ్‌లాహెరా యిచ్చిన సమాధానంలో డా॥ కట్జూను అసెంబ్లీ పార్టీ నాయకుడుగా చేయాలన్న వుద్దేశ్యం కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి లేదని ప్రజలు అలా కాకూడదనుకుంటే ఆయన పార్టీనాయకుడుగానే రాష్ట్రానికి తిరిగి రాగలరన్న అభిప్రాయాన్ని వెల్లడించారు.

పెద్దపూర పంచాయతీకి ఒక వేయి బహుమానం

నల్గొండ, జులై 4

నల్గొండ జిల్లా పెద్దపూర పంచాయతీ సమితిలోని పెద్దపూర గ్రామం జిల్లాస్థాయిలో ఉత్తమ పంచాయతీగా నిర్ణయించబడింది. రాష్ట్ర ప్రభుత్వం రు 1000 బహుమతినిచ్చింది. పెద్దపూర పంచాయతీ కమిటీ 1959 లో యేర్పాటు చేయబడింది.

అమెరికాచే అల్జీరియా గుర్తింపు

వాషింగ్టన్ జులై 4

అల్జీరియాను స్వతంత్ర దేశంగా అమెరికా గుర్తించింది. అమెరికా విదేశీయాంగశాఖ ప్రతినిధి ప్రకటించాడు.

ప్రకటన

ఇందుమూలముగా నేను బంధుమిత్రులకు తెలియజేయునదేమనగా నా కుమార్తె శ్రీమతి గున్న రాంచంద్రమ్మ నా అనుమతి లేకుండా మా గ్రామమగు గున్న రాంచంద్రారెడ్డి అస్తికి చి॥ మోహన్ రెడ్డితో కాపురం దత్తత తీసుకునేందుకు నిర్ణయించుకొని దత్తస్వీకార ఆహ్వాన పత్రికలను పలువురికి అంపినది. పత్రికలో నా అనుమతి లేకుండ నాకు తెల్పకుండ తన పేరుతోనే నా పేరును కూడ అచ్చువేయించినది. అస్తికి అర్ధభాగస్థురాలైన నా కూతురు మోహన్ రెడ్డి దత్త పుత్రుడు కాకూడదు. మా భర్త యీ విషయములో ఎట్టిసూచనయు చేయలేదు. నా నగం అస్తికి శ్రీమతి రాంచంద్రమ్మ దత్తత స్వీకరించుటకు హక్కులేదు. యీ విషయములో యెవ్వరూ మోసపడకూడదని యిందుమూలముగా నేను హెచ్చరించుచున్నాను.

ఇట్లు

గున్న అమృతమ్మ

మొ॥ వుల్పర శాఖ కల్వకుర్తి.

ఈనెల 6 న వ్యాయామవిద్యా కేంద్రసలహాసంఘం సమావేశం

న్యూఢిల్లీ, జులై 4

కేంద్ర విద్యామంత్రిత్వశాఖ నియమించిన వ్యాయామ విద్యా కేంద్ర సలహాసంఘం ఈనెల 6వ తేదీనఇక్కడ సమావేశమవుతుంది.

రెండు రోజులపాటు జరిగే యీ సమావేశంలో చర్చింపబడే విషయాలలో కొన్ని యివి: వ్యాయామశిక్షణ సంస్థల శిక్షణ ప్రమాణాలను పరిశీలించుటకు ఒక సంఘాన్ని నియమించాలన్న ప్రతిపాదన. యోగ విద్యపై అఖిలభారత గోష్ఠి యేర్పాటు చేయాలన్న ప్రతిపాదన. పాఠశాలలలోనూ కళాశాలలలోనూ చదువుకునే ఉత్తమ క్రీడాకారులకు స్కాలర్ షిప్పులివ్వాలన్న ప్రతిపాదన.

వివిధ ఉపసంఘాల నివేదికలు కూడా ఈ సమావేశంలో చర్చింపబడతాయి. .....

జులై 5 న జరుపనున్న అణ్వస్త్ర ప్రయోగం రేడియో వాయిదా

వాషింగ్టన్, జులై 4

జులై 5 న జాన్‌స్టన్ దీవిపై ప్రయోగింపదలిచిన అధిక శక్తియుత అణ్వస్త్ర ప్రయోగాన్ని 24 గంటలు వాయిదా వేయబడింది.



హైదరాబాదు-ఎ

జులై 6 శుక్రవారం

416.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్. 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ 7-00 తెలుగు వార్తలు, 7-15 గాంధీ మార్గము (విజయవాడ నుండి రిలే), 7-30 తెలుగు అనంతరామారావు: వయొలిన్, 8-00 ఆం॥వా, 8-15 హిం॥వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 వర్తమాన సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, (విజయవాడ నుండి రిలే) 12-10 మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ). 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 స్త్రీ సంపాదన (హిందీ), 1-30 డి.వి.పలూస్కర్: భజనలు, భజన్, 1-50 తెలుగు వార్తలు, 2-00 హైదరాబాద్ నివేదికలు, 2-10 ఉర్దూ వార్తలు, 2-30 హైదరాబాదు నివేదికలు, 2-20 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక వర్తకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 మరాఠీ శ్రోతలకు, 7-00 తెలుగు వార్తలు, 7-15 గాంధీ వధ (హిందీ). 7-30 కర్ణాటకసంగీతకచేరీ (మద్రాస్ నుండి రిలే), 9-00 ఆం॥వా, 9-15 ఉర్దూ వార్తలు, 9-30 నాటిక (విజయవాడనుండి రిలే) 9-45 నాటిక (ఉర్దూ), 10-15 ఫయాజ్ ఖాన్: శాస్త్రీయ సంగీత, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

30.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎవలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైదరాబాద్ ఎ వలె, 12-10 చెక్ హుస్సేన్ పాషా: క్లారినెట్, 12-30 హైదరాబాద్ ఎ వలె, 1-00 తెలుగు అనంత రామరావు: వయొలిన్, 1-30 హైదరాబాద్ ఎ వలె, 2-00 ఎస్. సూర్యనారాయణరాజు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎవలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హైదరాబాద్ ఎ వలె, 9-00 ఆం॥వా, 9-15 నిహారిక: ఆకాశవాణి వాద్యబృందం, ఆకాశవాణి కళాకారులు, 9-30 హైదరాబాద్ ఎ వలె, 9-45 వర్తకవేని వీరయ్య చౌదరి, 10-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత, 6-35 భక్తిరంజని (హైదరాబాద్ నుండి రిలే), 6-55 ప్రసారతరంగిణి, 7-00 తెలుగు వార్తలు, 7-15 గాంధీమార్గము, 7-30 హైదరాబాద్ వలె, 8-00 ఆం॥వా, 8-15 హిం॥వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 లలితసంగీతం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 లయవిద్యాసం, 12-30 కార్మికుల కార్యక్రమం 1-00 వాసాపద్మనాభన్, 1-30 యుగళ గీతావళి, 1-50 తెలుగు వార్తలు, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తెలుగు వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 9-00 ఆం॥వా, 9-15 వేణువుపై రాగప్రస్తారం: కె. కణ్ణన్. వాద్యబృందము సహా, 9-30 అజ్ఞాత

కేర్ సంస్థ ఆధ్వర్యమున మధ్యాహ్నభోజన కార్యక్రమం

నర్సాపూర్‌లో రాయబారి గాల్‌బ్రేత్‌చే ప్రారంభోత్సవం

హైదరాబాద్, జులై 4

ఇచటికి 80 మైళ్ళ మేరలోనున్న నర్సాపూర్‌లో ఆంధ్ర ప్రదేశ్ 'కేర్' పాఠశాల మధ్యాహ్న భోజన కార్యక్రమానికి భారత దేశములోని అమెరికా రాయబారి గాల్‌బ్రేత్ నిన్న ప్రారంభోత్సవం జరిపారు.

ఈ సందర్భంగా గాల్‌బ్రేత్ ఉపన్యసిస్తూ మనము విజ్ఞానశాస్త్రం అణుబాంబుల పరీక్షలకు, అణుధూళి కారకమైందని ఆందోళన పడినా ప్రపంచ సంక్షేమానికిగూడ దానివల్ల యెంతో మేలు చేకూరిందన్నారు. వ్యవసాయానికి శాస్త్రవిజ్ఞానం చాలా ఉపకారియని ప్రయోగాత్మకంగా మనకు తెలిసిందని ఆయన చెప్పారు.

కేంద్ర విద్యామంత్రిత్వ సహకారంతో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని కేర్ సంస్థ యింత వరకు మూడురాష్ట్రాలలో చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవది. కేర్ కార్యక్రమం క్రింద 150000 తెలంగాణ విద్యార్థులకు 50 వేల సక్కారు జిల్లాల విద్యార్థులకు మధ్యాహ్నభోజనవసతి కల్గింపబడుతుంది

శాస్త్ర విజ్ఞానం వల్ల అమెరికాలో అధికోత్పత్తి సాధించబడిందని తత్ఫలితంగానే మధ్యాహ్న భోజన వసతి కార్యక్రమం చేపట్టగలుగుచున్నామని గాల్‌బ్రేత్ చెప్పారు. అమెరికాలో శాస్త్రవిజ్ఞానం ద్వారా వ్యవసాయరంగంలో సాధించిన అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్, ఇతరరాష్ట్రాలు ఆదర్శంగా గ్రహించాలని ఆయన అన్నారు. భారతదేశం వ్యవసాయరంగాన్ని అభివృద్ధి పరచాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి వక్కాణించారు

ప్రారంభోత్సవానికి ఆధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి మాట్లాడుచు కేర్ చేపట్టిన కార్యక్రమం రాష్ట్రానికి చాలా సహాయకారి కాగలదని, యీ కార్యక్రమంద్వారా పేదవిద్యార్థులకు భోజన సౌకర్యం లభిస్తుంది గనుక దేశములో అవిద్యానిర్మూలన సమస్య చెదురోపచక్కని అన్నారు.

అంత్యమున అమెరికాను అభినందిస్తూ భారత దేశములో అమెరికా పట్ల సద్భావమున్నదని, అల్పమైన రాజకీయ సమస్యలవల్ల కొంతవరకు విభేదాలేర్పడినా అవిగణనీయ మయినవిశావని శ్రీ సంజీవరెడ్డి అన్నారు.

విద్యామంత్రి శ్రీ వి. వి. జి. రాజు ప్రసంగిస్తూ నిర్బంధోచిత ప్రాథమిక విద్యా పథకానికి కేర్ సంస్థ సహాయం మిక్కిలి ఉపయుక్తం కాగలదన్నారు.

సమావేశములో కేర్ సంస్థ భారత డైరెక్టర్ పంపిన సందేశం చదువబడింది.

ప్రస్తుతం మద్రాస్, కేరళ, పంజాబు రాష్ట్రాలందు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని కేర్ సంస్థ నిర్వహిస్తున్నది వచ్చే సెప్టెంబరులో రాజస్థాన్‌లో గూడ ప్రారంభిస్తారు.

ప్రారంభోత్సవానంతరం గాల్‌బ్రేత్ నగరానికి తిరిగి వచ్చినపుడు ముఖ్యమంత్రి సంజీవరెడ్డి విందుచేశారు. విందుకు మంత్రివర్గసభ్యులు, ప్రముఖ అధికారులు, అధికారులు శాసన సభ్యులు హాజరయ్యారు.

విందుతర్వాత మధ్యాహ్నమే గాల్‌బ్రేత్ న్యూఢిల్లీ వెళ్ళారు.

పంచాయతీ రాజ్యం అమలు సిబ్బందికి శిక్షణ

జాతీయ మండలికి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జులై 4

పంచాయతీ రాజ్య పథకం సిబ్బందికి శిక్షణ, విజ్ఞానబోధన కార్యక్రమాలు ప్రజాప్రతినిధులుగల సంస్థల చేతుల్లోకి పోకతప్పదని కేంద్ర సమాజ వికాస, పంచాయతీరాజ్య సహకార శాఖల మంత్రి శ్రీ ఎస్. కె. డే నిన్న ఉదయం యిక్కడ జరిగిన పంచాయతీ రాజ్య, సమాజవికాస కార్యక్రమాల పరిశోధన జాతీయ మండలి తొలి సమావేశములో మాట్లాడుతూ చెప్పారు. గ్రామ ప్రజాస్వామ్యం అతివేగంతో ముందుకు పొచ్చుకుపోతున్నందున శిక్షణ కార్యక్రమాన్ని విస్తృతం చేయడానికి 47 మంది సభ్యులతో ఆ మండలి నెలకొల్పబడింది.

ఆ మండలిలో 18 మంది పార్లమెంటు సభ్యులు వున్నారు. సాంఘిక శాస్త్రవేత్తలు, ఆర్థికవేత్తలు, సాంఘిక కార్యకర్తలు. గ్రామ సంక్షేమ ప్రతినిధులూ వున్నారు. అన్ని రాష్ట్రాలకు వర్తించ ప్రకారం ప్రాతినిధ్యం వున్నది రెండు లక్షలమంది పంచాయతీలలో సహా 80 లక్షల మందికి శిక్షణ యివ్వవలసి వున్నది. శిక్షణ కార్యక్రమాల నిర్వహణ భారత ప్రభుత్వ యాజమాన్యం నుంచి అవధికార సంస్థలకు బదిలీచేసే ప్రయత్నం సుగమంగా జరిగేట్లు చూడాలని శ్రీ డే ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

ఈ శిక్షణ కార్యక్రమం తీవ్రమైన సత్వర మార్పులకు గురికాక తప్పదనీ, అందుకు ప్రజలే చొరవ చేయాలనీ, ఆలోగా ప్రజలూ, ప్రభుత్వం బాధ్యత వహించి నిర్వహించాలనీ ఆ లక్ష్యంతోనే జాతీయ మండలి వెంటనే ఏర్పడినదని శ్రీ డే అన్నారు. ఈ విషయాలలో ఆ మండలిమంత్రిత్వశాఖకు సలహా యిస్తుందనీ, ప్రజల స్వాతంత్ర్యాన్ని యితోధికం చేయడానికి ఈ మండలి తోడ్పడగలదనీ ఆయన అన్నారు.

ధాణికీయ బాధితుల పిల్లలకు విద్యా సౌకర్యాలు

ప్రభుత్వంపార్టీ పక్షపాత వైఖరి నవలంబించుటలేదని ముఖ్యమంత్రి స్పష్టీకరణ

హైదరాబాదు, జులై 4

రాజకీయ బాధితుల పిల్లలకువిద్యా సౌకర్యాలు కలిగించుటలో వివక్షత చూపుటలేదని, పార్టీకి చెందినవారా యివా నిష్పక్షపాత వైఖరితో అందరి పిల్లలకు సౌకర్యాలొన గూర్చ బడుచున్నవని నేడు శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి తెలిపారు.

రాజకీయ బాధితులపిల్లలుమిక్కిలి పేదవారు కావాలను మరతుకప్పుడంతే పక్షపాత వైఖరి నవలంబించుటలేదని విద్యామంత్రి తరపున ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

కమ్యూనిస్టు పార్టీ విధానాలతో సేకీభవించు రాజకీయ బాధితుల పిల్లలకు సహాయ మందజేయుటలేదని ఒక కమ్యూనిస్టు సభ్యుడుచేసిన ఆరోపణను ముఖ్యమంత్రి ఖండించారు.

అంతకుముందు విద్యామంత్రి ఒక ప్రశ్నకుసమాధానమిస్తూ 1960-61లో 888 గురు పిల్లలకుసహాయమందజేయబడిందని చెప్పారు.

అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం

రాష్ట్రపతి ప్రధాన మంత్రుల శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జులై 4

అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన, రాష్ట్రపతి డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్ అమెరికా అధ్యక్షునికి, ప్రధాన మంత్రి శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూ అమెరికా విదేశాంగ మంత్రికి ఈక్రింది అభినందన సందేశాలు పంపారు

రాష్ట్రపతిసందేశం: "మీ స్వాతంత్ర్య దినోత్సవ శుభ సందర్భాన, భారత ప్రభుత్వమూ, ప్రజల తరపునా, నా తరపునా. హృదయ పూర్వకమైన శుభాకాంక్షలూ అభినందనలూ అందజేస్తున్నాను. వ్యక్తిగతంగా మీ శ్రేయస్సును అమెరికా జాతియొక్క సౌఖ్య సౌభాగ్యాలను మేము ఆశాంక్షిస్తున్నాము. మన ఉభయదేశాల మధ్య పరస్పరానుబంధాలూ సహకారము పెంపొందుతూ ఉండగలవని తద్వారా ప్రపంచం అంతా శాంతి సౌభాగ్యాలకు దోహదం చేకూరగలదని విశ్వసిస్తున్నాను."

ప్రధానమంత్రి సందేశం; "మీ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భాన నేనూ, భారత ప్రభుత్వంలోని నా సహచరులూ, హృదయ పూర్వకమయిన అభినందనలు అందజేయగోరుతున్నాము అమెరికా ప్రజలుసౌభాగ్యసంక్షేమాలతో వర్ధిల్లాలని ఆశాంక్షిస్తున్నాము. అమెరికా ఇండియాలమధ్య నెలకొన్న స్నేహ సహకారాలు అభివృద్ధి చెందుతూ శాంత్యభ్యుదయాలకుదోహదం కూర్చగలవని ఆశిస్తున్నాము.

"సామరస్యం ద్వారా శాంతిసాధన"

న్యూయార్కు ఉత్సవంలో పాల్గొనాలని ఇండియా నిర్ణయం

న్యూఢిల్లీ, జులై 4

న్యూయార్కులో 1964-65లో జరిగే ప్రపంచోత్సవంలో పాల్గొనాలని భారతప్రభుత్వం నిర్ణయించింది. "సామరస్యం ద్వారా శాంతిసాధన" అన్నది యీ ఉత్సవాన్ని ఏర్పాటు చేయడములో లక్ష్యం.

ఈ ఉత్సవానికిగల ప్రాముఖ్యం దృష్ట్యా, యీ ఉత్సవంలో భారత దేశం వహించదగు పాత్రను గురించి ప్రభుత్వానికి సలహాలిచ్చేందుకు తొమ్మిదుగురు సభ్యులతో ఒక సంఘం నియమించబడింది. వారిపేర్లిని. శ్రీమతి ఇందిరాగాంధి అధ్యక్షులు. శ్రీ డి యస్. జోషి, డాక్టర్ హెచ్. కాకా, శ్రీ వి-కె. పడికర్, శ్రీమతి పుపుల్ జయకర్, శ్రీ కె. యల్. బహ్వాల్, శ్రీ గౌతమ్ సారాభాయి, శ్రీ ఎస్. కె. జాన్లేకర్, శ్రీ శంభో చౌదరి.

20 వ సంయుక్త వారం

కాబా మూవీస్ వారి:

మంచి మనసులు

తా: వాగేశ్వరరావు, సావిత్రి, యస్. వి. రంగారావు, సూర్యకాంతం.

నిర్మాత:- సి. సుందరం.

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు,

కమల్ రాజేశ్వర్

హైదరాబాద్ నిజాంబాబాద్

ఆటలు: 6-00, 9-30.

శ్రీ ఫిల్మ్స్ విడుదల.

స్వతంత్ర అల్జీరియా భారత పరిగణన

త్వరలోనే దౌత్య సంబంధాల నేర్పాటు చేసుకోగలమని ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, జులై

అల్జీరియా స్వాతంత్ర్యమును భారత ప్రభుత్వం 1962 జులై 2 మధ్యరాత్రినుండి గుర్తించింది.

స్వతంత్ర అల్జీరియాతో దౌత్య సంబంధాల నేర్పాటు చేసుకొనుటకు భారత ప్రభుత్వం కోరింది. ఒక రాయబారిని త్వరలో నియమించుటకు గూడ సంకల్పించింది.

వీలైనంత త్వరలో స్వతంత్ర అల్జీరియాతో భారత ప్రభుత్వం దౌత్య సంబంధాల నేర్పాటు చేసుకొనుటకు సిద్ధంగా వుందని ప్రధాని శ్రీ నెహ్రూ ప్రకటనలో తెలియజేశారు. అల్జీరియా ప్రభుత్వ ప్రతినిధులు అంగీకార యోగ్యమైన రీతిలోనే సంబంధాలు యేర్పాటు చేసుకోవలసునని శ్రీ నెహ్రూ పేర్కొన్నారు.

అల్జీరియా ప్రజలకు, సామ్రాజ్యవాదపోరాటం సాగించి శాంతియుత పద్ధతుల్లో స్వాతంత్ర్యపోరాటం పాగించి శాంతియుత పద్ధతుల్లో స్వాతంత్ర్యాన్ని యేర్పాటు చేసిన నాయకులకు ప్రధాని అభినందనలు తెలిపారు.

రోజూ యేదో ఒక విషాద వార్త వెలువడు యీ ప్రపంచంలో అల్జీరియా స్వాతంత్ర్య వార్త చాలా సంతోషప్రదమైనది, టానిక్‌లాంటిదని, స్వాతంత్ర్యంలో నమ్మకమున్న వర్గాలయొక్క యీ వార్తనుని సంతోషించక మానడని ప్రధానిఅన్నారు.

అల్జీరియా ప్రజలకు, నాయకులకు అభినందనలు తెలుపుతు "అల్జీరియా ప్రజలు ఆదర్శంగా యుంచుకొన్న సాంఘిక, వ్యాయత, సెక్యూలరిజము, జాతి, మత, వర్గ విభేదాలను పాటించకుండుట భారత రాజ్యాంగములో చేర్చబడినవే కనుక భారతప్రజలుఅల్జీరియనులమ తమతోటి వారుగా భావిస్తారు" అన్నారు శ్రీ నెహ్రూ

అల్జీరియాలో సాగిన దీర్ఘకాల పోరాటాన్ని అంతమొందించుటకుకృషి చేసిన ఫ్రాన్సు అధ్యక్షుడు డిగాలీని కూడ శ్రీ నెహ్రూ అభినందించాడు.

శ్రీ సుక్తాంకర్ స్థానే ఒరిస్సా గవర్నర్

డా॥ ఖోస్లా నియమింపబడనున్నట్లు వార్త

న్యూఢిల్లీ, జులై 4

ఒరిస్సా గవర్నర్ శ్రీ సుక్తాంకర్ స్థానే ప్రజాశాంతి సంఘ సభ్యుడు డా॥ పి.ఎన్. ఖోస్లా నియమింపబడనున్నట్లు తెలిసింది. శ్రీ సుక్తాంకర్ పదవీ విరమణ త్వరలో జరగనున్నారు. డా॥ ఖోస్లా సెప్టెంబర్‌లో గవర్నర్‌గా ప్రమాణం స్వీకరించవచ్చు

నగర వార్తలు

నల్లగుట్ట మిడిల్ స్కూలు విద్యార్థి సంఘ కార్యవర్గం

నల్లగుట్ట మాధ్యమిక పాఠశాలలో విద్యార్థి మరియు ఇతర సంఘముల కార్యదర్శులను 1962-63 సంవత్సరం కొరకు గతవారం 30న ఎన్నికలు జరిగినవి. ఇవి శ్రీ వై. శంకరయ్య (ప్ర. ఉపా) గారి అధ్యక్షతలో శ్రీ వి-ఆర్. కృష్ణమూర్తి జరిపించారు.

విద్యార్థి సంఘముఉపాధ్యక్షులుగా కె. సత్యనారాయణ (8త), కార్యదర్శిగా జి. కృష్ణస్వామి(7త)సహాయ కార్యదర్శులుగా రామచందర్, సుగన్ చందర్ (8త) బాలురు ఎన్నికయినారు. ఈ సంఘమునకు హితవరిగ శ్రీ యం. శంకరయ్య గారిని ఉపా॥ నిర్ణయించారు.

పారస్వత సంఘమునకు కార్యదర్శులుగా టి.వి. గోపాల్ రావు,(8త) యస్.బి. జగన్నాథం (7త), ఈ సంఘమునకు హితవరిగ శ్రీ కె. సదాశివ శర్మ (ఉపా) గారిని పేర్కొన్నారు.

బాలుర గ్రంథాలయ సంఘమునకు కార్యదర్శులుగజి.సురేశ్ (7త)నిరాశేశ్వరరావు (8త), ఎన్నికయినారు. దీనికి హితవరిగ శ్రీ కె.యస్. శర్మ (ఉపా) గారిని నిర్ణయించారు.

బాలుర ఆటల సంఘమునకు కార్యదర్శులుగా వి. వెంటయ్య(8త). యం. వర్సింగ్ రావు (8త). ఎన్నికయినారు. దీనికి హితవరిగ శ్రీ బి పద్మారావు (ఉపా) గారిని నిర్ణయించారు.

వెండి, బంగారు ధరలు

సముద్రాలరాఘవులుగారిచంద్రయ్య

ఫోన్ నెం. 4990

హైదరాబాద్, జులై 8

బంగారం	124-00
ఆర్నమెంట్	124-75
నవరసు	93-00
వెండి(100)	211-00
వెండి చిల్లర	2-19



JWT-IOB 1842

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్‌ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

హైదరాబాద్

టెండర్ నోటీసు

ఈ క్రింద ఉదహరించబడిన వాటికి పిలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

(1) కృష్ణా డివిజన్ కొరకు విజయవాడలో టైర్లను రీ-ట్రేడింగ్ అండ్ రీ-కేపింగ్ చేయుటకు.

(2) గుంటూరు డివిజన్ కొరకు గుంటూరులో టైర్లను రీ-ట్రేడింగ్ అండ్ రీ-కేపింగ్ చేయుటకు.

పై రెండు పనులకుగాను నియమింపబడిన టెండరు ఫారములు ఒక్కొక్క ఫారమునకు రు. 5/- చొ॥ చెల్లించిన మా పర్చేజ్ ఆఫీసర్ జనరల్ వారి కార్యాలయమునుండి పొందగలరు. సదరు ఫారములు 1962 సం॥ జులై 12 వ తేదీనుండి జులై 18 వ తేదీవరకు ఇవ్వబడును. పూర్తి చేయబడిన టెండర్లు పై వారి కార్యాలయమునకు.

27-7-1962 తేదీ సా॥ 14-30 గంటలకు మించకుండా అందునట్లు పంపవలెను. మరియు సదరు టెండర్లను అదేరోజున సా॥ 15-00 గంటలకు తెరవబడును.

ముషీరాబాద్, హైదరాబాద్. తేది 4-7-1962

సం॥ గురువర్షాద్

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

8 వ మహత్తర సంయుక్త వారం

"కోతికొమ్మచ్చులాడేటి"

అనే పాటను కథా నాయకి, నాయకులతో పాటు మీరందరూ పాడుకునేంత చక్కని బాణీలో

విని ఆనందించండి నేడే చూడండి!

నవశక్తి ఫిల్మ్స్ వారి:

కలిమి లేములు

నిర్మాత: కె. జయదేవ్.

దర్శకుడు: జి. రామినీడు.

రచయిత: టి. గోపీచంద్.

తారాగణం:- వాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, జి. వరలక్ష్మి, రమణారెడ్డి, బాలసరస్వతి, ధూళిపాళ్ళ, పద్మనాభం.

నర్తకి "మినూ ముంతాజ్"

సాగర్ (హైదరాబాద్) ఆటలు: 2-30, 6-00, 9-30.

అజంతా (సికింద్రాబాద్) ఆటలు: 3-00, 6-30, 9-30.

ఇంకా లక్ష్మి వరంగల్ ప్రభాత్ ఖమ్మంమెట్టు

—వాణి రిలీజ్.

జయప్రదమైన 8 వ సంయుక్త వారం!

శాస్త్రీయమైన సంగీతమునిచ్చే నిపుణులు: శంకర్ జైకిషన్.

ప్రకాష్ పిక్చర్స్:

హరియాలీ-ఔర్-రాస్తా

తా: మాలాసిన్హా, మనోజ్‌కుమార్, శశికళ, హెలెన్, ఓంప్రకాష్.

ఐసంత్ హైదరాబాద్ ఫోన్: 84472 ఆటలు: 3-15, 6-15, 9-30.

ప్యారడైజ్ సికింద్రాబాద్ ఫోన్: 72964 ఆటలు: 3-15, 6-30. ఫేమస్ పిక్చర్స్ రిలీజ్.

8 వ సంయుక్త వారం!

దేవి ఫిల్మ్స్ వారి:

మురిపించే మువ్వలు

పూర్తి టెక్నికలర్ తెలుగు చిత్రం

దీపక్ మహల్- హైదరాబాద్

ఆటలు: 6-00, 9-30 గం॥

—నవయుగ విడుదల.

10 వ సంయుక్త వారం!

కుటుంబములకు ఉత్తమ సన్నివేశమునిచ్చు మహత్తర చిత్రము

విజయా వారి:

గుండమ్మ కథ (తెలుగు)

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, వాగేశ్వరరావు, జమున, యస్. వి. రంగారావు, విజయలక్ష్మి, రమణారెడ్డి, సూర్యకాంతం.

ప్రభాత్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45 6-15. 9-30 గం॥

ప్రభాత్ టాకీస్‌లో హెచ్చు తరగతులకు అడ్వాన్సు బుకింగ్

8 వ వారం: రామా- వరంగల్ మోహన్- నిజామాబాద్

—విజయ విడుదల.

రే పే విడుదల

11 అకాడమీ అవార్డులను పొందిన మహత్తర చిత్రం

యం. జి. యం వారి: "బెన్‌హర్"

(టెక్నికలర్)

తా॥ * చార్లటన్ హెస్టన్ * జాక్ హాకిన్స్ * స్టీవెన్ బాయిడ్ * హ్యూ గ్రిఫిత్ * స్కాట్.

దీపక్ మహల్

ఫోన్ నెం. 92897 హైద్రాబాద్.

ప్రతిరోజు 2 ఆటలు: 6-00, 9-00 గం॥

ఆదివారము మరియు గవర్నమెంట్ శలవులలో మ్యాటిని ఉ॥ 11-0 గం॥

ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగు గలదు.

రేట్లు: 8-50; 3-00; 2-50; 1-30; 0.78.

స్త్రీలకు: 1-80; 0-90.

నేడే సా॥ 6-30 & 9-30 గం॥ లకు చూడండి

వి వ రి త మైన మరియు అద్భుతమైన

జూల్స్‌వర్నె వారి

మాస్టర్ ఆఫ్ ది వరల్డ్

మాగ్నకలర్ .... టైరోసానిక్ సౌండ్

* విన్సెంట్ ప్రైస్ * చార్లెస్ బ్రాన్సన్

డ్రీమ్‌లాండ్ సినిమా

ఫోన్: 72487. (రేస్‌కోర్స్, సికింద్రాబాద్ దగ్గర)

ప్యాలెస్‌లో రేపే ఉ॥ 11-45 గం.కు

గొప్ప విడుదల

పిల్లల వివాహములకొరకు విచారగ్రస్తులైన తల్లిదండ్రులకు ఇది యొక సవాలు.

ఎమ్. ఎమ్. పిక్చర్స్

అప్పగింతలు

(తెలుగు)

తా॥ జమున, జగ్గయ్య, రమణారెడ్డి, రమణమూర్తి, రాజసులోచన.

దర్శకత్వం: మధుసూదన్ రావు.

ప్యాలెస్ - హైద్రాబాద్ శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 11-45, 3-00, 6-15, 9-30 గం॥

ప్యారడైజ్ - సికింద్రాబాద్ శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

—ఈస్ట్ ఇండియా విడుదల.

నేడే చూడండి

అన్నపూర్ణ పిక్చర్

"ఇద్దరు మిత్రులు"

(తెలుగు)

తా॥ నాగేశ్వరరావు-ఇ.వి.సరోజ రాజసులోచన, గుమ్మడి.

నూర్‌మహల్

అంబర్‌పేట్

ఆటలు: 6-15, 9-30 గం॥ రేపే మ్యాటిని 3-15 గం॥

రే పే ఉ॥ 11-45 గం॥ గొప్ప విడుదల

బొంబై, ఢిల్లీ, కలకత్తాలో ఇది అద్భుతరికార్డు కలిగించుచున్నది.

గురుదత్ వారి సాహస సాంఘిక చిత్రం

సాహెబ్-బీబీ-ఔర్ గులాం

తా॥ మీనాకుమారి, గురుదత్, వహీదా రెహమాన్, రెహమాన్, ధుమల్ మరియు మినూముంతాజ్.

ఒకే పర్యాయము:

జమ్‌ఖుద్ మహల్ (పూర్తిగా ఏర్‌కండిషన్డ్) హైద్రాబాద్ శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: ఉ॥ 11-45, 3-00, 6-15 9-30.

మినర్వా సికింద్రాబాద్ శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: ఉ॥ 12-00, 3-15, 6-30, 9-30.

అడ్వాన్సు బుకింగ్ వేళలు:

జమ్‌ఖుద్‌లో: ప్రతిరోజు మ॥ 2-0 నుండి రాత్రి 10-0 గం॥ మినర్వాలో: ఆటల సమయములలో.

నోటు: జమ్‌ఖుద్‌లో స్త్రీలకు రు. 1-30 తరగతిలో ప్రత్యేక ఏర్పాట్లు గలవు.

మరియు లిబర్టీ - నాంచేడ్ లక్ష్మి - గుల్బర్గా సంగీత్ ఫిల్మ్స్ విడుదల.

Edited Printed and Published by N. NarothamReddy M.A. for the Golkonda Publication LtdGolkonda Printing Press Hyderabad (A. p)

మద్రాసు ఇంజనీర్సు దళం

జనరలు చౌదరి సందర్శన

బెంగళూరు, జులై 4

దక్షిణ మండల దళవాయి లెఫ్టినెంటు జనరలు జె. యన్. చౌదరి మొన్న యిచట మద్రాసు ఇంజనీర్సు దళానికి చెందిన శాపర్సుదళం నిర్వహించిన తుపాకులు, ఫిరంగుల శాల్పులతో కూడిన అభ్యాస యుద్ధ ప్రదర్శనాన్ని తిలకించారు. మేజరు జనరలు చౌదరి మద్రాసు ఇంజనీర్సు కేంద్రంలో మూడుగంటలు గడిపారు. యుద్ధ సమయాలలో నదులను దాట డానికి వుపయోగించే పలురకాల సైనిక వడవలను కూడ ఆయన చూచారు. రోడ్ల నిర్మాణానికి కొండలను గుట్టలను పగల గొట్టడం, గనుల నిర్మూలన, నీటి సరఫరా ఏర్పాట్లు మొదలైన వాటిని ఆ దళం నిర్వహించి జనరలు చౌదరికి చూపారు. మాజీ సైనికులు పునరావాస సంఘం నిర్మించిన రంపపు కోత మిల్లులకు జనరలు చౌదరి ప్రారంభోత్సవం చేశారు. మద్రాసు శాపర్సు దళం 1888 నుంచి తెంగుళూరు ప్రధాన కార్యసాధనముగా పనిచేస్తున్నది.

వారణాసి మీదుగా మిడుతల దండు

వారణాసి, జులై 4

2 మైళ్ళపొడవు ఒక మైలు వెడల్పు మిడుతల దండు ఒకటి నిన్న ఉదయం వారణాసి మీదుగా ఆగ్నేయ దిశకు వెళ్ళింది. మిడుతలు క్రిందకు దిగి సంతానాన్ని అభివృద్ధి పరచకుండా అధికారులు ముందే తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

మైసూర్ శాసనమండలి అధ్యక్షుతకు హాల్లికేరి యెన్నిక

బెంగుళూరు, జులై 4

మైసూర్ శాసన మండలి అధ్యక్షుడుగా శ్రీ జి. వి. హాల్లికేరి (కాం) ఏకగ్రీవంగా యెన్నికైనట్లు ప్రకటింపబడింది. మండలి అధ్యక్ష పదవికి హాల్లికేరితప్ప మరెవ్వరూ నామినేషన్ పత్రాలు దాఖలు చేయలేదు.

నవంబర్‌లో న్యాసాలాండుపై రాజ్యాంగ సమావేశం

లండన్, జులై 4

వచ్చేనవంబరులో న్యాసాలాండుపై రాజ్యాంగ సమావేశాన్ని బ్రిటన్ యేర్పాటు చేయనున్నదని సెంట్రల్ ఆఫ్రికా కార్యాలయము నేడు ప్రకటించింది.

మార్మగోవా రేవు కార్మికుల సమ్మె విరమణ

పాంజిం, జులై 4

మార్మాగోవా రేవులో గత శనివారంనుండి సమ్మెనారంభించినకార్మికులు చాదాపు 4 వేలమంది సమ్మెను విరమించారు.

జనాబ్ సయ్యద్ అహ్మదుల్లా ఖాదరి ఎం. ఎల్. సి.

వివిధ రంగాలలో చేసిన కృషి

హైద్రాబాద్, జులై 4

రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా గవర్నర్‌చే నియమితులైన జనాబ్ సయ్యద్ అహ్మదుల్లా ఖాదరి స్థానిక ప్రముఖ ఉర్దూ పత్రికా రచయితలలో ఒకరు. ఆయన నగరంలో రచయితగాను పత్రికా సంపాదకుడుగాను కాంగ్రెసు ప్రముఖుడుగాను కీర్తిప్రతిష్ఠలు ఆర్జించిన వ్యక్తి.

జనాబ్ అహ్మదుల్లా 1925 ప్రాంతాలలో పత్రికా రచనను వృత్తిగా స్వీకరించి ఆనాటినుంచి ఢిల్లీ, లాహోర్‌లలో వెలువడే రియాసత్, జహాంగీర్ పత్రికలలో పనిచేశారు. 1928 లో లండన్ యేషియాటిక్ సొసైటీ సభ్యులుగా యెన్నికైనారు. ఆయన తండ్రిగారు 1929 లో ప్రారంభించిన టర్కిష్ పత్రికలో జాయింట్ ఎడిటర్‌గా పనిచేశారు. 18 యేండ్ల క్రితం హైద్రాబాదులో ప్రారంభించబడ్డతొలి ఉర్దూదినపత్రిక "ఇన్‌సాఫ్"నకు రోజుకు 2 పర్యాయములు విడుదలచేసినఘనత యీయనకే చెందుతుంది. ఆయన చిన్న సోదరుడు ప్రారంభించిన సత్తనక్ దినపత్రికతో యెక్కువ పన్నిహిత సంబంధాలు పెట్టుకొని దానిని పటిష్టం చేయుటకై యెంతో శ్రద్ధ తీసుకొన్నారు.

1958 లో జనాబ్ ఖాదరి "పైసా అఖ్బార్" అనే దినపత్రికను ప్రచురించటం ప్రారంభించారు. ఇంతేకాకుండా హైద్రాబాదు రచయితల సంఘ వ్యవస్థాపకులలో ఒకరుగా పేర్కొనతగినవారు. గవర్నమెంట్ ప్రెస్ ఎడ్వైజరీ బోర్డులో సుమారు 17 యేండ్లు సభ్యులుగా శ్రీ ఖాదరి పనిచేశారు. 1927 నుంచి కాంగ్రెసు సంస్థతో దగ్గర సంబంధాలు పెట్టుకొని సంస్థ వ్యవహారాలను చక్కదిద్ది ఆనాడే కాంగ్రెసు పెద్దల దృష్టి వాకర్షించారు. నగర కార్పొరేషన్‌కు కాంగ్రెసు టికెట్టుపై యెన్నికై సంస్థ లైసెన్సింగ్ కమిటీకి నియమితులైన కైర్మన్లలో వీరే ప్రథములు 9 యేండ్లపాటు కార్పొరేటర్‌గా వుండి కార్పొరేషన్‌కు చెందిన వివిధ కమిటీలలో సభ్యునిగా నియమితులై పౌరులకొరకు యెంతో కృషిచేశారు. 12 యేండ్లపాటు మండల కాంగ్రెసు అధ్యక్షులుగా వ్యవహరించారు.

1957 జనరల్ ఎన్నికల సమయంలో నగరదక్షిణ ప్రాంతీయ కాంగ్రెసు యెన్నికల కమిటికి అధ్యక్ష పదవికి యీయనను రాష్ట్ర కాంగ్రెసు సంస్థ నియమించింది. గత మూడు పుష్కరాలుగా కాంగ్రెసు కార్యకలాపాలలో పాల్గొంటూ ప్రముఖ కాంగ్రెసువాదిగాను నిష్కళంక దేశభక్తుడుగాను, రచయితగాను, యశస్సు నార్జించుకొన్నారు జనాబ్ ఖాదరి.

ఆర్థిక మంత్రి వద్దకు సహకార మార్కెటింగ్ సంస్థల ప్రతినిధుల రాయబారం

హైద్రాబాదు, జులై 4

తెలంగాణా ప్రాంతానికి చెందిన సహకార మార్కెటింగు సంస్థలు, టాకాల ప్రతినిధివర్గం రాష్ట్రఆర్థిక సహకార శాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డివి నిన్న కలుసుకొని సహకార మార్కెటింగు సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించింది.

ఈ ప్రతినిధివర్గానికి హైద్రాబాదు సెంట్రల్ కోపరేటివ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ మాధవరావు అజ్వారి నాయకత్వం వహించారు. యీ ప్రతినిధివర్గ సభ్యులు వారి భవిష్యత్తు కార్యక్రమం గురించి రాష్ట్ర మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డితో పంచిదింపులు జరిపి ఒక మెమొరాండాన్ని అందజేశారు. ఈ ప్రతినిధులు తమకు తెలిసిన అంశాలను సానుభూతితో పరిశీలించగలమని ఆర్థిక మంత్రిచెప్పినట్లు తెలుస్తున్నది-

రష్యన్ భాషలో మలయాళ రచయిత గద్యరచనలు

మాస్కో, జులై 4

మలయాళ రచయిత తకాజీ శివశంకర పిళ్ళై రచనల సంపుటి ఒకటి మాస్కోలో 5 లక్షల ప్రతులలో వెలువడింది.

ప్రఖ్యాత ఆధునిక భారతీయ రచయితలలో ఒకరైన శ్రీ పిళ్ళై గద్య రచనా ప్రవీణుడనీ, మలయాళంలో కథానికా రచనకు విశామహుడనీ సోవియట్ పండితుల అభిప్రాయం. ఆయన రచించిన "రెండు మానికల బియ్యం" అనే నవలలో అనేక సాంఘిక, రాజకీయ విషయాలు చర్చించబడ్డాయి. కాబట్టి యిది పాఠకుల ఆసక్తిని రేకెత్తించగలదని సోవియట్ సాహితీ విమర్శకులు భావిస్తున్నారు.

ఈ గ్రంథం పీఠికలో శ్రీ పిళ్ళై సోవియట్ దేశానికి మిత్రుడనీ, మానవ సౌభ్యానికై పోరాడే యోధుడనీ, ఆయన రచనలు సాంఘిక న్యాయానికీ, ప్రజల మైత్రీ, అభ్యుదయాలకూ సాగేకృషికి గొప్పదోహదం చేస్తున్నాయనీ చెప్పబడింది.

శ్రీమల్లాది యజ్ఞనారాయణశాస్త్రిమృతికి సంతాపం

రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షునిచే

హైద్రాబాదు, జులై 4

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య యీలా వ్రాస్తున్నారు.

ఒకరోజు స్వాతంత్ర్య సమర యోధులు కన్ను మూస్తున్నారు. గుంటూరుజిల్లాలో నిర్మాణ కార్యక్రమంలో అంకిత దీక్షాపరుడు శుద్ధ సాత్వికవ్యక్తి, కొంతకాలం చట్టసభ సభ్యుడుగావున్న శ్రీమేకా కోటిరెడ్డి గారు పరమపదించి ఎంతో కాలం కాలేదు. ఇప్పుడు శ్రీమల్లాది యజ్ఞనారాయణశాస్త్రిగారి ఆకస్మికమరణ వార్త వినవలసి వచ్చినందులకు మిక్కిలిగా విచారిస్తున్నాను. 1920 నుండి వీరితో నా కుటుంబసన్నిహిత సంబంధం గలదు. సోదరులవలె మెలగుచున్నాము. హైద్రాబాదులో ఉంటే తరచు కలుసుకొని కష్టసుఖములు తెల్పుకొనుట అలవాటు. పక్షం రోజుల క్రితంవచ్చి మాట్లాడివెళ్ళారు; మంచిఆరోగ్యంతోనే వున్నారు. ఇట్లా కపటం తెలియనివారు. నిరంతరం ఉత్సాహంగానరదాగా మాట్లాడుచుండుట వారినిత్యవిధి. నరదాగమహాత్ముని పిలువువచ్చినవెంటనే మంచి సంపాదన గలవ్యాయవాదవృత్తినివదలిన్వరాజ్య సంరంభంలో పాల్గొన్నారు; జైళ్ళ యాత్రకేశారు. జైళ్లలో యేవుద్యోగితోనో స్నేహంగావుంటూ, వార్తా పత్రికలను చదివి, జైలులో అందరిని ఒకచోటచేర్చి వార్తలను విపులముగా చెప్పుట వీరి నిత్యవిధి. చిన్న పెద్దలందరికి తలలోని నాలుకలాగా ప్రేమాస్పదుడుగా వుండేవారు. కార్మిక నాయకుడుగా వీరు 1938,1939 లో యెన్నతగిన ఉత్సాహశక్తిని విజృంభింపజేశారు. దానిఫలితం ఆ నాటి ప్రభుత్వం కాలువలవరకు రాకతప్పలేదు.

విలువకట్టటానికి వీలుకాని త్యాగమూర్తి, హృదయాన్నిచ్చే మిత్రుడు, సోదరుడు, దేశభక్తుడు మనలను విడిచినందులకు ఆంధ్రప్రజలందరు, పెద్దా చిన్నలందరు విచారించక తప్పదు. వారిఆత్మకు శాంతి కలుగునుగాక యీదుఃఖము దైవాన్ని ప్రార్థిస్తున్నాను. వారికుమారుడు శ్రీరామనాథశాస్త్రిగారికి, బంధుమిత్రులకు నా సామభూతి సందజేయుచున్నాను.

హిందీలో ఉన్నత విద్యాభ్యాసం

హిందీ మాతృభాషకాని విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

న్యూఢిల్లీ, జులై 4

హిందీ వాడుక భాషకానిరాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు హిందీలో ఉన్నతవిద్యాభ్యాసం సాగించేఅందుకు 1962-63వ సంవత్సరంలో భారత ప్రభుత్వం 223 స్కాలర్‌షిప్పులిస్తుందని కేంద్రవిద్యా మంత్రిత్వ శాఖ పత్రికా ప్రకటనలో తెలియజేసింది.

అందులోయింకా యీ వివరాలున్నాయి:

ఇందుకోసం దరఖాస్తులు కోరవలసిందనీ, తమనిపార్సులతో వాటిని 1962 సెప్టెంబరు 1వ తేదీలోగా అందేటట్లు భారత ప్రభుత్వానికి పంపవలసిందని రాష్ట్రప్రభుత్వాలనూ, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరారు.

వీటికోసం దరఖాస్తు పెట్టుకోదలచిన విద్యార్థులు తమరాష్ట్రప్రభుత్వాలకూ, లేదా కేంద్రపాలిత అధికారులకూవ్రాయాలి.

హిందీ భాషా ప్రచారరంగంలో కృషిచేస్తున్న స్వచ్ఛంద సంస్థలవద్దనుంచి కూడా త్వరలోనే దరఖాస్తులు కోర్తారు.

లోకసభ ఆగస్టు సమావేశం

న్యూఢిల్లీ, జులై 4

మూడవ లోకసభ రెండవ సమావేశం ఆగస్టు 6వ తేదీన ప్రారంభం కాగలదని నిన్న అధికార ప్రకటనలో మాచింపబడింది-

బొంబాయిలో 70వేల మోటార్లు

బొంబాయి, జులై 4

గ్రేటర్ బొంబాయిలో మోటార్ సైకిళ్ళతోసహా మొత్తం 70 వేల మోటారు శకటాలు వున్నాయని, రోజుకు సరాసరి పదివేల మోటార్లు వచ్చిపోతుంటాయని నిన్న మహారాష్ట్ర శాసనసభలో ముఖ్యమంత్రి చ్యవన్ తెలిపాడు.

పాకిస్తాన్ అక్రమవ్యాపారస్తుని కాల్చివేత

గుర్‌దాస్‌పూర్, జులై 8

గతరాత్రి పటాన్‌కోట్ తహసీల్‌లోని కోట్లి తోహార్ సింగ్ వద్ద ఒక పాకిస్తానీ అక్రమ వ్యాపారస్తుడు భారత పోలీస్ బృందంచే కాల్చివేయబడ్డాడు.

(మొదటిపేజీ తరువాయి)

శ్రీ రెడ్డి నిన్న విశ్వవాదం జైళ్ళలో అమలు జరుగుతున్న నిర్వహణ పద్ధతుల స్వరూపాన్ని వివరిస్తూ అక్కడి వంటశాలలలో వాడబడే ప్రతి పదార్థంలో కల్తీ కాండవిస్తుందని జైళ్ళలో ఖైదీలసంఖ్య పెరగటానికిగల కారణం అంతుపట్టటం లేదన్నారు. అక్కడ శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలకు రివిషన్లు యివ్వాలని ప్రభుత్వానికి ఆసన నిలవో యిచ్చారు. ఖైదీలకు జైళ్ళలో అనువైన వసతులు కల్పించాలని శ్రీ రెడ్డి అన్నారు. నేటి జైళ్ళ స్థితిగతులను ఆయన ప్రస్తావించి అవి దుర్భర ప్రాంతాలుగా రూపొందివున్నయని పేర్కొంటూ న్యాయాళాధిపతి ప్రతిపాదించిన జైళ్ళ సంస్కరణల అమలువల్ల వాటి పరిస్థితులు మెరుగుపడగలవన్న ఆశాభావాన్ని వెల్లడించారాయన.

మద్యనిషేధ నేరాలుచేసిన నేరస్తులను జైళ్ళలో యితర ఖైదీల మాదిరిగా చూడరాదని వారినిప్రత్యేకించాలని శ్రీ ఎ సర్వేశ్వరరావు అన్నారు. జైళ్ళలో శిక్షలనుభవిస్తున్న ఖైదీలను మంచి పనులు చేయుటకు వినియోగించాలని దానివల్ల వారు ఉపయోగపడే పౌరులుగా మారడానికి వీలుంటుందని శ్రీ కేశవశారం (కాంగ్రెస్) చెప్పారు.

మహారాష్ట్ర, మైసూరు, మద్రాసు ప్రాంతాలకు చెందిన జైళ్ళలో వున్న ఖైదీలకొరకు రూ. 8 లక్షలు ప్రత్యేకించట మనవసరమన్న అభిప్రాయాన్ని శ్రీమతి ఆరుట్ల కమలాదేవి(సి డి ఎల్ ఎఫ్.) వ్యక్తంచేశారు. ప్రతిజైలుకు ఒక విజిటర్సు కమిటీ యేర్పాటు చేయాలని దానిలో ఒక శాసనసభ్యునికి సభ్యత్వము కల్పించాలని ఆమె ప్రభుత్వానికి సూచించారు.

శ్రీ లుకలాపు లక్ష్మణదాసు(కాం) మాట్లాడుతూ ఖైదీల స్థితిగతులు పరిశీలించుటకై శాసనసభ్యులు జైళ్ళలోకి యథేచ్ఛగా ప్రవేశించే అవకాశము కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ జి. జానయ్య ప్రసంగిస్తూ ఆంధ్ర ప్రాంతంలోని జైళ్ళ పరిస్థితి కి.శే. ఉన్నవ లక్ష్మీనారాయణ తెలుగులో రచించిన "మాలపల్లి" లో పేర్కొన్న జైళ్ళ స్థితిని పోలివున్నాయన్నారు. శ్రీ జి. సంజీవరెడ్డి మాట్లాడుతూ నవీనపద్ధతులలో జైళ్ళు సంస్కరించబడగలవని ఆశిస్తున్నామన్నారు.

ఆంధ్ర ప్రాంతంలోని జైళ్ళు సరక ప్రాయంగా వున్నాయని శ్రీవావిలాల గోపాల కృష్ణయ్య చెబుతూ విశాఖపట్నం జైలులో జరిగిన దారుణాలను ప్రస్తావించారు. జైళ్ళు సక్రమస్థితిలో వుంటున్నాయనటానికి వీలులేదన్నారాయన. జైళ్ళలోను వాటికి చెందిన నిర్వహణ వ్యవహారాలలోపెద్దమార్పు రావాలని రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా జైళ్ళలోని మూత గదులు నిర్మూలించాలన్న అభిప్రాయాన్ని శ్రీ వావిలాల వెల్లడించారు. శ్రీ యుతులు దామోదరరెడ్డి, వి- గున్నయ్య, వి- సత్యనారాయణ ప్రభృతులు కూడా సభలో మాట్లాడారు. అసెంబ్లీలో జైళ్ళను గురించి సభ్యులు ప్రసంగిస్తున్న సమయంలో అధ్యక్ష స్థానంలో సభాపతి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ఆసీనులై వున్నారు. సభ నిన్న పగలు 1-30 లకు వాయిదాపడింది.

(ఎ-ఎస్-ఎస్-)

బ్రిటిష్ గయానా రాజ్యాంగ సమావేశం

వాయిదావేస్తే బ్రిటిష్‌గయానా సమస్యను సమితికినివేదిస్తారట

జార్జిటౌన్, జులై 4

బ్రిటిష్‌గయానా రాజ్యాంగ సమావేశం యేదైతో యీ మాసం లో జరుపబడాలని నిర్ణయమైందో సెప్టెంబర్ లేక అక్టోబరుకు వాయిదాపడిన తర్వాత 17 రోజుల సమితి పలసవిధాన కమిటీని ఆహ్వానిస్తానని ప్రధాని ఛెడ్డిజగన్ నేడు ప్రకటించాడు.

బ్రిటిష్ గయానాలో పలసపాలన నంత మొందించుటకు ప్రస్తుతంతీసుకోబడుచున్న చర్యలను స్వయంగా పరిశీలించుటకు వీలైనంతత్వరలో దర్శించాల్సిందిగా కమిటీని ఛెడ్డిజగన్ కోరుతాడట.

రాజ్యాంగ సమావేశాన్ని వాయిదావేయాల్సిన అవసరముందని నిన్న బ్రిటిష్ కామన్స్‌సభలో బ్రిటిష్ పలసవిధాన కార్యదర్శి ప్రకటించిన విమ్మట డా॥ఛెడ్డిజగన్ పై ప్రకటన చేశాడు.

సెప్టెంబర్‌లో కామన్వెల్తు ప్రధాముల సమావేశం పూర్తవుతూనే వీలైనంత త్వరలో రాజ్యాంగ సమావేశాన్ని యేర్పాటుచేయాలని పలస విధాన కార్యదర్శి సూచించాడు.

బ్రిటిష్‌గయానాలో ఫిబ్రవరిలో జరిగిన అల్లరులను గూర్చి కమిటీ ఆగస్టులో నివేదిక సమర్పిస్తుంది. నివేదిక బ్రిటిష్ ప్రభుత్వానికి అందు వరకు రాజ్యాంగ సమావేశాన్ని వేయుట స్వాతంత్ర్యాన్ని వ్యతిరేకించు అల్పసంఖ్యాకులు అల్లరిచేయుటచే. కనుక యీపరిస్థితిలో సమితికి విషయాన్ని నివేదించుటకన్నా గత్యంతరంలేదని ఛెడ్డిజగన్ ప్రకటించాడు.

మెసర్స్ కల్వసూర్యనారాయణ ఉస్మాన్‌గంజ్ అండ్ కమీషన్ ఏజంటు

ఫోన్ నెం. 4412

హైద్రాబాద్, జులై 4

(క్వింటల్ ధరలు)

పాలకుర్కులు బియ్యం	55-00	58-50
గుజ్జలు	61-00	62.00
నెం. 18 నెంబర్లు	58-00	58-00
దొడ్డు బియ్యం	49-00	52.50
గర్కులు	50-00	54-00
జానకజాలు	57-00	62-00
జంగారు తీగెలు	65-00	68-00
గొట్టిబియ్యం	48-00	47-00
34 నెంబర్లు	65-00	68-00
ఎస్.కె.పి. బియ్యం	64-00	66-00
కొత్తసాంబర్లు	66-00	79-00
పాతసాంబర్లు		
జుమ్మ బియ్యం	60-00	61-00
వచ్చకొన్నలు	39-00	41-00
చట్టికొన్నలు	39-00	42 50
తెల్లకొన్నలు	45-00	50-00
వనువు	168-00	170-00
కందులు పెద్దవి	49-50	53-75
కందులు చిన్నవి	45-00	49-50
మినుములు	74-00	80-00
సెనగలు	44-00	46 75
పెసలు	45-00	50-00
ఉలవలు	28-50	31-00
తెల్లం	47-00	53-00
బిరపకాయలు	155-00	221-00
చింతపండు	73-00	100-00
పుల్లిగడ్డ	15-00	19-00
యెల్లిగడ్డ	90-00	101-00
తెల్లనువ్వులు	108-00	180-00
ఆముదాలు	56-00	58-00
ధనియాలు	58-00	66-00
కుసుమలు	55-00	58-00
ఇలాతిపల్కు పెద్దది	102-00	104-00
జాతిపల్కు సం॥ 18	72-00	78-00
జన్న గోధుమలు	61-00	70-00
శర్బతి గోధుమలు	58-00	60-00
పత్తిగింజలు	85-00	89-00
కందులు పెద్దవి	5 -00	53-00
కందులుచిన్నవి	44-00	47-50
కందిపప్పు పెద్దది	69-00	71-00
కందిపప్పు చిన్నది.	62-00	64-00
పెసరపప్పు	51-00	56-00
మినుపపప్పు	105-00	108-00
పప్పుమూడె 10 కిలో	17-94	18-00
కల్నిపిండి	24-50	24-75

ఒరిస్సా గవర్నర్‌గా ఖోస్లా నియామకం

న్యూఢిల్లీ, జులై 4

భారత అధ్యక్షులు ఒరిస్సా గవర్నరుగా శ్రీ ఎస్- సుబ్బారావు స్థానే డాక్టరు ఎ-ఎన్- ఖోస్లాను నియమించారు- శ్రీ ఖోస్లా ఇప్పటి వరకు ప్లానింగు కమిషన్ సభ్యులుగా ఉన్నారు- ఖోస్లా సెప్టెంబరులో ఒరిస్సా గవర్నరుగా చార్జి తీసుకుంటారు-

ఒకలక్ష టన్నుల ఆస్ట్రేలియా గోధుమ

వచ్చే 5 నెలలో భారతదేశానికి దిగుమతి: రెండుదేశాల మధ్య ఒడంబడిక

లండన్, జులై 4

ఈ సంవత్సరం ఆగస్టు- డిసెంబర్ మాసాలలో ఆస్ట్రేలియా నుండి 100,000 టన్నుల గోధుమ మన భారతదేశానికి దిగుమతి చేయుటకు నిన్న ఆస్ట్రేలియా- భారతదేశాలు ఒక ఒడంబడికను కుదుర్చుకున్నవి- ఇచట ఆస్ట్రేలియా గోధుమ కమిటీతో కుదుర్చుకున్న ఒడంబడికపై భారత ప్రభుత్వ పక్షాన ఆహారశాఖ కార్యదర్శి శ్రీ వి- శంకర్ సంతకం చేశాడు.

జులై 7వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పౌరసన్మాన పత్రాన్ని సమర్పిస్తుంది.

నేటి సాయంత్రం సికింద్రాబాద్‌లోని మహాబూబ్ కళాశాల మైదానములో జరుగుబహిరంగసభలో సర్వోదయ నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ప్రసంగిస్తారు.

ప్రకటన

ఇందుమూలముగా దీనికి సంబంధించిన వారందరికి తెలియ జేయునదేమనగా నా క్లయింట్లు మెసర్స్ కల్వ ప్రభాకరరావు అండ్ బ్రదర్స్, ఉస్మాన్‌గంజ్ హైదరాబాదువారు మొహిదీపట్నం బాగ్ హైద్రాబాద్‌యందు నివసించుచున్న మాజీ అకౌంటెంట్ జనరల్ శ్రీ హుస్సేన్ అబ్దుల్ ముసీమ్‌గారి భార్య శ్రీమతి జైనాబ్ బేగంగారితో చాదర్‌ఘాట్ మలకపేట రోడ్డున ప్రస్తుతము ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల చాదర్‌ఘాట్ హైదరాబాదు వారు ఆక్రమించిన కొత్త 16.6-77 (పాత I. S. 14 210) నెంబరుగల భవనమును కొనుటకు ఒప్పందము చేసుకొన్నారు.

ఏ వ్యక్తిగాని ఈ యొక్క క్రయమునకు హక్కు, తాకట్టు, బహుమానము లేక ఏ యితర ఆభ్యంతరములు కలిగియున్నచో అట్టివారు యీ క్రింది వారికి నేటినుంచి ఒక వారములోపల తెలుపగలరు.

శ్రీ వెంకట సదన్, ఆబిడ్‌రోడ్, హైద్రాబాద్ జులై 9-1962. } ఎన్. నరసింహ అయ్యంగార్ అడ్వొకేట్

ప్రకటన

"ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీ" తిలక్‌రోడ్ హైద్రాబాద్ వారు ప్రతినెల రు. 150/- గలిగిన రెండు స్కాలర్‌షిప్పులు పది నెలలవరకు కళాకారులకు / కళనభ్యసించు విద్యార్థులకు వారియొక్క ఉన్నత శిక్షణ కొనసాగించుటకు / ఎవరైనా ఘనత చెందిన కళాకారుని వద్ద అభ్యసించుటకు లేక హిందూదేశములోని ప్రసిద్ధికెక్కిన సంస్థలలో చదువువారికి ఇవ్వదలచినారు. ఈ స్కాలర్‌షిప్పులు తృప్తికరమైన అభివృద్ధిని చూపిన యెడల మరియొక సంవత్సరమువరకు పొడిగింపబడును.

ఈ దిగువ పేర్కొన్న అర్హతలు కలిగిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) అభ్యర్థి వయస్సు 1-7-1962 నాటికి 25 సం॥లలోపున యుండవలెను.

(2) అభ్యర్థులు ఎస్. ఎస్. ఎల్. సి. కాని అంతకు సమానమైన మరి ఏ యితర పరీక్షలోగాని ఉత్తీర్ణులై యుండి ఏదేని గవర్నమెంట్ ఆర్ట్స్ స్కూల్ లేక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వముచే గుర్తింపబడిన స్కూలునుండిగాని పెయింటింగ్ లేక శిల్ప కళలలో డిప్లొమా కాని లేక సెలక్షన్ కమిటీవారిచే పై అర్హతలకు సమానమని తలచిన ఏ యితర యోగ్యతలుగాని కలిగియుండవలెను.

(3) అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ వాస్తవ్యుడై యుండవలెను.

దరఖాస్తులను అకాడమీవద్ద దొరుకు నియమిత దరఖాస్తుఫారముల మీద గౌరవ కార్యదర్శిగారికి 20-7.62 తేదీకిగాని లేక అంతకుముందుగాని అందునట్లు పంపవలెను. నియమిత ఫారములు అభ్యర్థుల అడ్రసులు గల స్టాంపు అంటించిన కవరు పంపిన దరఖాస్తుమీద పొందగలరు.

ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు తమ స్వంత ఖర్చులతో హాజరు కావలసియుండును.

గురువారం 12 జులై 1962 నుంచి

గొప్ప విడుదల

అల్ఫ్రెడ్ హిచ్‌కాక్ వారి: * సైకో *

గగుర్పాటులతో కూడిన ఘోరమైనగాథ

ప్రతిరోజు 6-30 మరియు 9-30 గం॥ లకు మ్యాటిని 3-30 గం॥కు

ముఖ్యమైన ఘట్టము 6-50 మరియు 9-50 గం॥ లకు

మ్యాటినీ సా॥ 3-50 గ